నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 30 జనవరి 2025 | పేజీలు 17




## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో
# ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ భేటి..

**పేరూరు కాలువ నిర్మాణానికి రూ.200కోట్లు, భూసేకరణకు రూ.51కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి**

**హంద్రీనీవా కాలువ లైనింగ్‌కి బదులు వెడల్పు చేయాలన్న సునీత, శ్రీరామ్...**

**ముఖ్యమంత్రితో చర్చించి.. నిధులు కేటాయిస్తామని హామీ..**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ భేటి అయ్యారు. అనంతపురంలోని పయ్యావుల నివాసానికి వెళ్లి.. పలు అంశాలపై చర్చించారు. ముందుగా ఎమ్మెల్యే సునీత అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో హంద్రీ-నీవా అధికారులతో సమావేశం నిర్వహించారు. జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనుల పురోగతి గురించి చర్చించారు. భూసేకరణ, కాలువలు, పంపు హౌస్ లు, రిజర్వాయర్ల నిర్మాణానికి అవసరమైన నిధుల గురించి తెలుసుకున్నారు. సమగ్రమైన సమాచారంతో ఎమ్మెల్యే సునీతతో పాటు పరిటాల శ్రీరామ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులను కలిశారు. ప్రాజెక్టుకు

మిగతా 2లో

# మేము బడా..! మా జోలికి వస్తే ఎవరికైనా దడ!!

కథనం-1





ఆర్డిటి, సత్య సాయి క్యాంపస్ ఎదురుగా.. సీనియర్ టిడిపి నాయకుడు జయరాం నాయుడు డివిజన్‌లో... నగరపాలక ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా భారీ ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల నిర్మాణాలు, నగరపాలక నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక సెలార్లతో

## అనంత నగరంలో మితిమీరుతున్న అక్రమ కట్టడాలు

**పెద్దలను వదిలేసి చిన్నాచితకపై ప్లానింగ్ అధికారుల ప్రతాపం**

**ప్రతి యేటా ప్రభుత్వానికి రూ. కోట్లల్లో నష్టం**

**అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ దృష్టి పెట్టాలంటున్న అనంతవాసులు**

"ప్రభుత్వ ప్లానింగ్ నియమ నిబంధనల ప్రకారం అనంత నగరపాలికలో ఆ నిర్మాణమైన, ఈ నిర్మాణమైన, ఏ నిర్మాణం అయినా సరే అనుమతి పొందాలంటే ఇంత ఖర్చు అవుతుంది. అదే అనుమతిని మా స్టైల్లో ఇస్తే సగానికి సగం తగ్గిపోతుంది. మీరు చేయాల్సిందల్లా మేము చెప్పినట్లు విని మాకు ఇవ్వాల్సింది ఇస్తే చాలు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎలా పోతే ఏంటి, మీరు బాగుంటారు మేము బాగుంటాము అనేలా ఇలాంటి సలహాలు ఇస్తున్నారంట ప్లానింగ్‌లోని ఓ మహిళా అధికారిణి. ఆ నేతలకు అన్నీ తెలిసే ఇదంతా జరుగుతోంది."

అనంతపురం, మేజర్ న్యూస్

04

## నేమకల్లు ఆలయ అభివృద్ధికి
# రూ. 3.7కోట్లు మంజూరు

**మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి**

**కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్ కాలవ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలం, నేమకల్లు ఆంజనేయస్వామి సాక్షిగా ప్రజల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కోటి నెరవేర్చుతున్నారని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తెలియచేశారు. ఈ మేరకు రాయదుర్గంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫించన్ల పంపిణీ సందర్భంగా నేమకల్లు గ్రామానికి వచ్చిన సందర్భంగా నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు రూ. 3. 7కోట్లు నిధులు మంజూరు చేస్తూ పాలనా అనుమతులు జారీ చేయటం పట్ల చంద్రబాబుకు ప్రభుత్వ విప్ కాలవ కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ మేరకు దేవాదాయ శాఖకు తాజా ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఆ నిధులతో ఆలయ ప్రాకారం, గోపురం ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరితగతిన

మిగతా 2లో

## డిసిహెచ్ఎస్‌లో
# కలెక్షన్‌కింగ్!

**అక్రమ వసూళ్ల కు వారధిగా ఓ క్లర్క్**

**పలువురి నుండి నేరుగా ఫోన్ పే, మరికొందరితో నగదు**

**ప్రజా ప్రతినిధుల సిఫారసులు బుట్టదాఖలు**

**ఆ వైద్యులతో ఆ రకమైన వసూళ్లు**

**ఉన్నతాధికారికీ ఖర్చుల పేరుతో సిబ్బంది నుండి దోపిడీపర్వం**

**మీడియాలో పలుమార్లు కథనాలు వచ్చిన చర్యలు శూన్యం**




**అనంతపురం, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆరోగ్య సంరక్షణ సేవల విభాగంలో అవినీతి తాండవిస్తుం దని తెలిసింది. ఈ విభాగంలోని ఓ సిబ్బంది క్లర్క్ స్థాయి ఉద్యోగి అంతా తానే, తాను ఎంత చెబితే అంతే ఆ ఉన్నతాధికారికి అన్నట్లుగా వ్యవహరిస్తూ మొత్తం అక్రమ కలెక్షన్ల వ్యవహారం నడుపుతున్నాడని తెలిసింది. ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే.. ఆరోగ్య సంరక్షణ సేవలు విభాగంలోని ఆ క్లర్కు నేరుగా ఆ ఉన్నత అధికారి పేరు చెప్పి

మిగతా 3లో




# బండి ఆనంద్‌కు తహశీల్దార్ కార్యాలయం బాంచన్..!

అమాయక ప్రజలకు నకిలీ పట్టాలు అంటగట్టి కోట్లాది రూపాయల కుంభ కోణానికి పాల్పడిన బండి ఆనంద్ పై రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? నకిలీ పట్టాల ఆధారాలు చూపుతున్నా.. అధికార యంత్రాంగం ఎందుకు చోద్యం చూస్తోంది..? ఇంటి దొంగలు ఎవరు.. తహసిల్దార్ కార్యాలయంలో వారు చేస్తున్న భాగోతాలు ఆధారాలతో అధికారుల ముందు ఉంచుతాం.



ఉప్పరపల్లిలో రూ.15 లక్షలు వసూలు చేసిన మ్యాప్ ఇది..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

ఇంటి దొంగల భరతం పట్టడంలో రెవెన్యూ అధికారులు విఫలం..

**లక్షలాది రూపాయలకు దొంగ పట్టాలు విక్రయిస్తున్నా...**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం...**

**అంగన్వాడి ఆయాను వీఆర్వోగా మార్చిన ఘనుడు...**

### అంగన్వాడి ఆయాను వీఆర్వోగా మార్చిన ఘనుడు..

అనంతపురం రూరల్ మండలం అంగన్వాడి కేంద్రంలో ఆయాగా పనిచేస్తుంది. అలాంటి ఆయాను వీఆర్వో అంటూ పరిచయం చేసి అమాయక ప్రజలను ప్రలోభ పెట్టి లక్షలాది రూపాయలు దండుకున్న ఘనుడు. ఆ ఆయా ఎవరు..? ఆమె ఏ అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తోంది.. పూర్తి ఆధారాలతో మరో కథ నంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం..

03

## నేమకల్లు ఆలయ అభివృద్ధికి రూ.3.7 కోట్లు మంజూరు

▸▸ మొదటి పేజీ తరువాయి

పనులు ప్రారంభించేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజల సమక్షంలో ఓ ముఖ్యమంత్రి మాట ఇస్తే దాన్ని నిలుపుకోడానికి ఏ విధంగా కట్టుబడి పనిచేస్తారో అర్థం చేసుకోవచ్చాన్నారు. ఆయన ఇచ్చిన హామీల్లో ఒకటైన అర్హులందరికీ పింఛన్లు ఇదివరకే మంజూరు చేసినట్లు తెలిపారు. ఆలాగే రూ.3 కోట్లతో గ్రామంలో సీసీ రహదారులు, మురికాల్వలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రం, ముఖ్యంగా రాయదుర్గం ప్రాంత అభివృద్ధి ఆధారపడిందన్నారు. సమర్థవంతంగా పని చేసే ప్రభుత్వం లో ఉన్నందుకు నా లాంటి ఎమ్మెల్యేలు, మంత్రులకు ఎంతో గర్వకారణం అని ఆయన అన్నారు.

## పిరమిడ్ వాకర్ అసోసియేషన్ తరపున ఆశ్రమంలోని పిల్లలకు బ్యాగులు పంపిణీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని అమృతవర్షిని బాల కళ్యాణ ఆశ్రమంలోని పిల్లలకు పిరమిడ్ వాకర్ అసోసియేషన్ తరపున స్కూల్ బ్యాగులు అందజేశారు. 35 మందికి స్కూల్ బ్యాగులు అందజేస్తూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలని అప్పుడే సొసైటీలో గుర్తింపు అనేది ఉంటుందని అన్నారు. అంతేకాకుండా ఎటువంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉన్నత శిఖరాల చేరెందుకు నిరంతరం కృషి చేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురం, వెంకటాద్రిపల్లిలో పశువైద్య శిబిరాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పశు సంవర్ధక శాఖ మరియు సత్యసాయి సేవా సమితి వారి సహకారంతో శ్రీరంగాపురం గ్రామం నందు పశు వైద్య శిబిరం నిర్వహించి, పశువులకు, గొర్రెలకు మేకలకు నట్టల మందులు, మినరల్ మిక్చర్ ఉచితంగా తాపీ పంపిణీ చేయడం జరిగింది. వెంకటాద్రి పల్లి గ్రామంలో డాక్టర్ స్రవంతి పశు వైద్య శిబిరం నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి సేవకులు ఓం ప్రకాష్ టిడిపి పార్టీ నాయకులు సునీల్ చౌదరి, జయరాం చౌదరి, గోపాల్, రాజా వలి, హాజీవలి, సోమశేఖర్ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండు గ్రామాల్లో సాధారణ చికిత్స చేసిన పశువుల సంఖ్య-34, చికిత్స చేసిన గొడ్డు మోతు పశువుల సంఖ్య-10, చూలు పరీక్షలకు నిర్వహించిన పశువుల సంఖ్య-34, నట్టల నివారణ మందులు తాపిన పెద్ద పశువుల సంఖ్య-577, తాపిన దూడల సంఖ్య-25, గొర్రెలు మరియు మేకల సంఖ్య-25, వ్యా ధి నివారణ టీకాలు వేసిన పశువులు సంఖ్య-742, లబ్ధి పొందిన రైతుల సంఖ్య-105. పశువైద్య సిబ్బంది పెనకలపాడు మారుతి, విజయ్ కుమార్, అనిల్ కుమార్, చంద్రశేఖర్, సుధాకర్ నాయక్, తగ్గుపర్తి ఎర్రి స్వామి, అశోక్, మారుతి, మజ్జిగ ఎర్రి స్వామి, బంధుక రవితేజ,వంశీకృష్ణ, సుదర్శన్ రవికుమార్, పూర్ణిమ, పశు సంపద కలిగిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంత్యోత్సవాలు విజయవంతం చేయాలి : ఆర్‌డిఓ



గుత్తి, మేజర్ న్యూస్ : బంజారాలా అరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంత్సోవాలు ను విజయవంతం చేయాలని గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ ఆధికారి శ్రీనివాసులు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు బుధవారం మండలంలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలో సేవాఘడ్ నందు జిల్లా ఆధికారి సమక్షంలో అన్ని శాఖల ఆధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పిబ్రవరి 13, 14, 15వ తేదిలో నిర్వహించే సేవాలాల్ 286జయంత్సోవాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ ఉత్సవాలకు ఆంధ్ర తెలంగాణ మహరాష్ట్ర అయా ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలివస్తారన్నారు. విచ్చేసిన భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు కల్పించాలని అయన అన్నారు. తాగునీరు పారిశుద్ధ్య వాహనాల పార్కింగ్ వైద్యం అర్టీసీ బస్సులు సౌకర్యం కల్పించాలని వదేశించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ట్రస్టు సభ్యులు కేశవనాయక్, తహశీల్దార్ ఓబులేసు, గుత్తి సిఐ వెంకటేశ్వర్లు, యంపిడిఓ ప్రభాకర్, మునిసిపల్ ఆధికారులతో పాటు అన్ని శాఖల ఆధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ భేటి..

▸▸ మొదటి పేజీ తరువాయి

సంబంధించిన అన్ని అంశాలను మంత్రికి వివరించారు. జీఓ నెంబర్ 59 ప్రకారం జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్ట్ వరకు 54కిలోమీటర్లు కాలువ తవ్వాల్సి ఉందన్నారు. గత ఐదేళ్లలో ఈ పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. పెండింగ్ పనులు, 4 పంపు హౌస్ ల నిర్మాణాలతో పాటు పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి ప్రాజెక్ట్ ల నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఇందులో భూసేకరణ జరగాల్సి ఉందన్నారు. పేరూరు ప్రాజెక్ట్ కాలువ త్రవ్వకం కోసం చేసిన 266 ఎకరాల భూ సేకరణ పరిహారం బిల్లులు 14కోట్లు సీఎఫ్ఎంఎస్ లు అప్ లోడ్ చేశారని.. నిధులు విడుదల చేయాల్సి ఉందన్నారు. కాలువ భూ సేకరణ కోసం 51 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సీఎఫ్ఎంఎస్ పోర్టల్లో భూసేకరణ, కాలువ నిర్మాణం పనుల బిల్స్ అప్లోడ్ చేయడానికి హెూల్డ్ ను తీసివేయాలన్నారు. పేరూరు కాలువ పనులు చేపట్టడానికి 2వందల కోట్ల బడ్జెట్ కేటాయించి.. నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులకు సంబంధించి చర్చించారు. కాలువ లైనింగ్ పనులపై రైతుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని.. వీటిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. లైనింగ్ బదులు కాలువ వెడల్పు చేయాలని రైతులు కోరుతున్నట్టు వివరించారు. తప్పనిసరి పరిస్థితుల్లో లైనింగ్ చేయాల్సి వస్తే... కాలువ గట్లకు ఇరు వైపులా చేసి... క్రింది భాగం వదిలేయాలన్నారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ చెప్పిన అన్ని అంశాలపై మంత్రి పయ్యావుల సానుకూలంగా స్పందించారు. సీఎం చంద్రబాబుతో పాటు సంబంధిత అధికారులతో వీటిపై చర్చించి త్వరలోనే సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్యే అధ్వర్యంలో 'మన ఊరికి మన ఎమ్మెల్యే' కార్యక్రమం



గుత్తి, మేజర్ న్యూస్ : ప్రజలను నేరుగా కలసి వారి సమస్యలు త్వరగా పరిష్కరించడం కొరకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అధ్వర్యంలో మన ఊరికి మన ఎమ్మెల్యే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు తన తమ్ముడు గుమ్మనూరు నారాయణ స్థానిక పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులతో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణ గ్రామీణా ప్రాంతాల్లో అభివృద్ధి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని అయా సమస్యలు అక్కడే పరిష్కారించేదుకు ఎమ్మెల్యే అద్యక్షతన మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో చేపడుతున్నట్లు అయన తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లో రోజుకు రెండు సచివాలయంలో ఆధికారులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో గ్రామ అభివృద్ధి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మునిసిపాలిటీ పరిధిలోని రోజుకు రెండు సచివాలయలు పర్యటిస్తున్నట్లు తెలిపారు. రెవిన్యూ సమస్యలు తాగునీటి సమస్యలు మురికి కాలువలు రోడ్లు తదితర వాటి సమస్యలపై సంబందిత ఆధికారులు తహశీల్దార్ యంపిడిఓ కమీషనర్ సర్పంచ్ లు చర్చించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కారించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అయన తెలిపారు. అర్హులైనవారికి సంక్షేమ పథకాలు పట్టణ గ్రామీణా ప్రాంతాల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తామని గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న గృహనిర్మాణాలు బిసి సబ్సిడీ రుణాలు తదితర సంక్షేమ పథకాలు అర్హులను గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసికేళ్లి వారికి అందేలా చర్యలు చేపడుతున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యుక్షులు యంకే చౌదరి, ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, నాయకులు దిల్కా శీనా, ప్రతాప్, సర్పంచ్ లింగమయ్య, మాజీ సర్పంచ్ రవితేజ రవి, వెంకటరాముడు, రాజా, వేణుగోపాల్, నరశింహులతో పాటు. టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించిన శ్రీలంక వ్యవసాయ యూనిట్




కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని జల్లిపల్లి గ్రామంలో బుధవారం శ్రీలంక వ్యవసాయ టీం పర్యటించి అక్కడి వ్యవసాయ పద్ధతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. జల్లిపల్లి గ్రామంలోని రైతు ఆదినారాయణ మామిడి తోటను ద్రాక్షను సందర్శించి రైతుల యొక్క అనుభవాలను వారితో చర్చించారు. శ్రీలంక టీం ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వాడుతున్న ఇన్పుట్స్ బీజామృతం, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, విత్తన గుళికలు మొదలైన వాటిని డెమో చేయిస్తూ వారికి, సి టి అండ్ ఐ ఓ, డి పి యం లక్ష్మానాయక వివరించారు. అదేవిధంగా వాటి వాడకము విధానం గురించి సందేహాలను, శ్రీలంక టీంకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిబ్బంది సి టీ అండ్ ఐ ఓ, డి పి యం, లక్ష్మా నాయక్, అనురాధ, భానుమతి, శ్రీలంక టీం, మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## 40మంది శివమాలధారులు చేలగురికి ఎర్రితాత స్వామికి పాదయాత్ర



కనేకల్లు, మేజర్ న్యూస్ : శివ మాల వేసిన స్వాములు 40మంది కనేకల్ మండలం నుండి చేలు గురికి తాత దేవాలయానికి బుధవారం పాదయాత్రగా బయలుదేరారు. కనేకల్ మండలం బ్రహ్మసముద్ర గ్రామం నుండి అమావాస్య సందర్భంగా పాదయాత్ర నిర్వహించారు. వీరంతా బుధవారం సాయంత్రానికి చేలు గురి ఎర్రితాత దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి గోవింద స్వామి , వెంకటేష్ స్వామి, తుంబిగనూరు విజయ స్వామి, సంతోష్ వన్నూరు స్వామి, ఎర్రగుంట రమేష్ స్వామి, బెనేకల్ గౌసిద్దస్వామి, పెద్దన్న స్వామి, లాలు స్వామి, కనేకల్ వాసుస్వామి, ఊదేగోళం సురేంద్రస్వామి, బొజ్జస్వామి పాదయాత్ర నిర్వహించారు. బ్రహ్మసముద్రం నుండి 40మంది శివమాల వేసిన స్వాములు కాలినడకన ఎర్రి తాత దేవాలయానికి నడిచి వెళ్లారు. అక్కడ చేరుకొని పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

## పశు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### పశువైద్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని కలగల్ల గ్రామంలో బుధ వారం పశు ఆరోగ్య శిబిరాన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పశు ఆరోగ్య శిబిరాలు జనవరి 20వ తేదీ నుండి 31 తేదీ వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించబడతా యన్నారు. ఇంకా పశువులలో నట్టాల నివారణ ప్రాముఖ్యత, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత, ఆడ పశువులలో వచ్చే గర్భ కోశ వ్యాదుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. గొర్రెలు మరియు మేకలలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కలిగి ఉండాలని మరియు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. పశు ఆరోగ్య శిబిరంలో పశువులకు సాధారణ చికిత్సలు 31, పెద్ద పశువులకు నట్టల నివారణలు 71, దూడలకు 42, గర్భ నిర్ధారణలు 8, మొత్తం 25 మంది రైతులు లబ్ధి పొందినారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది డాక్టర్ శ్రీనివాసులు, ఎల్ఎస్ఎ భాగ్యలక్ష్మి, ఎహెచ్ఎ లు దామోదర్, రామాంజనేయు లు, యశోద, భవాని, రఘు వర్ధన్, గోపాల మిత్ర రామాంజనేయులు,రైతులు మరియు స్థానిక టిడిపి నాయకులు సురేంద్ర నాథ్ రెడ్డి, బి ఈశ్వరయ్య, జయరాం,కుల్లయి స్వామి, హరినాథ్ రెడ్డి, అంజన్ గౌడ్, పెద్ద కుల్లాయప్ప, నారాయణప్ప, రామాంజనేయులు, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో మరణించిన అంగన్వాడి సిబ్బందికి రూ.15వేలు తక్షణ ఆర్థిక సహాయం

### హర్షం వ్యక్తం చేసిన మండల అంగన్వాడి టీచర్లు సిబ్బంది



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో బుధవారం అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది కలిసి, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ శ్యామల మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన అంగన్వాడి సిబ్బందికి అంత్యక్రియల కోసం తక్షణ సహాయ కింద రూ.15000లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల, కుమారి, నాగలక్ష్మి, కళావతి, ఆయాలు లీలావతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**నిబంధనలు సడలింపునకు మంత్రిని కలిసి చర్చిస్తా**

**రైతులకు కాలవ విజ్ఞప్తి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రైతాంగానికి మేలు చేయడానికే పంట ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని 74 ఉడేగోళం లో ఏపీ మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కంది కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. నారా చంద్రబాబు నాయకత్వం లోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. బహిరంగ మార్కెట్లో పంట ఉత్పత్తు లకు గిట్టుబాటు ధర లభించని సమయంలో కనీస మద్ధతు ధరపై కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని అన్నదాతకు అండగా నిలబడుతోందని తెలిపారు. దానివల్ల బహిరంగ మార్కెట్లో పోటీ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. వారి పంట కోత సమయంలోను ఇదే విధంగా కొనుగోలు 3 ప్రాంతాల్లో కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. రైతుల అవసరాల దృష్ట్యా అదనంగా 12,500 మెట్రిక్ టన్నుల కోనుగులు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి అనుమతులు ఇచ్చారన్నారు. రైతు సమస్య లంటే ఆయన వెనువెంటనే స్పందిస్తారన్నారు. నేడు అనంతపురం జిల్లా వ్యాప్తంగా 70వేల మెట్రిక్ టన్నుల కంది పంట చేతికి రానుండగా, రాయదుర్గం ప్రాంతం నుండి దాదాపు 5600 మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అధికారులు అంచనా వేశారన్నారు. అయితే చాలా మంది రైతులు తమ పంట ఉత్పత్తి ని కొనుగోలు కేంద్రాలకు విక్రయించడానికి ముందుకు రావడం లేదన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 45వేల మెట్రిక్ టన్నులు కొనటానికి అనుమతి లభించగా కేవలం 4450 మంది మాత్రమే 5603 టన్నుల అమ్మటానికి ముందుకు వచ్చారన్నారు. అదే విధంగా రాయదుర్గం వ్యాప్తంగా 457 మంది ఏడు వందల టన్నుల కంది అమ్మటానికి రైతు సేవ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకొన్నారన్నారు. తక్కువ మంది రైతులు ప్రభుత్వ సేవలు వినియోగించుకోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమం ఆశిస్తూ ఏర్పాటు చేసిన కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గింజల్లో తేమ శాతం 12 కంటే తక్కువ ఉండాలనే నిబంధనలు కాస్త సడలించాలని రైతులు కోరుతున్నారని చెప్పారు. ఈ అంశాన్ని సంబంధిత శాఖా మంత్రి, ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకెళతానని తెలిపారు. రైతు పక్షాన, రైతు శ్రేయస్సు కోరుతున్న చంద్రబాబు ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పెన్నేశ్వరి , సివిల్ సప్లై అధికారి చంద్ర శేఖర్, ఏడీఏ లక్ష్మానాయక్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మేనేజర్ ఫణిభూషణ్, సీఈఓ ఆంజనేయులు, అగ్రికల్చర్ ఏఓ మహేంద్ర , మండల కన్వీనర్ హనుమంతు, రైతు జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ మిలటరీ స్కూల్‌కు అర్హత సాధించిన రఘు సైనిక్ స్కూల్ విద్యార్థి




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** డిసెంబర్ 3వ తేదీన బెంగళూరులో జరిగిన రాష్ట్రీయ మిలటరీ స్కూల్ ప్రవేశ పరీక్ష లో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థి యువ రాజ్ 6వ తరగతి కి అర్హత సాధంచినట్లు రఘు సైనిక్ స్కూల్ డైరక్టర్లు రాఘవేంద్ర, గురుప్రసాద్ తెలియజేశారు. దేశవ్యాప్తంగా 5 సీట్లు ఉన్న ఓబీసీకాటగిరి సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగర శివారులోని పంగల్ రోడ్డు సమీపం లో ఉన్న శిల్పా లేపాక్షి కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉదిరిపికొండ తండాకు చెందిన మోహన్ నాయక్ (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్న అతను బుధవారం ఉదయం నగరం నుంచి ముదిగుబ్బ తండా కు ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. శిల్పా లేపాక్షి నగర్ సమీపంలో ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద దాటే సమయంలో ఒక్కసారిగా ఆర్టీసీ బస్సు వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆర్టీసీ బస్సు చక్రాలు అతని తల మీద నుంచి వెళ్లడంతో తలభాగం పూర్తిగా చిత్రమైంది. దీంతో గమనించిన స్థానికులు సమాచారాన్ని పోలీసులకు అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన యువకుడి వివరాలను వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కొలతల్లో వినియోగదారులను మోసం చేస్తే లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం

**తూనికల కొలతల అధికారి వై.శంకర్.**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రైతులను, వినియోగదారులను తూకంలో మోసం చేస్తే లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు గుంతకల్ డివిజనల్ కొలతల అధికారి ఇన్స్పెక్టర్ శంకర్ పేర్కొన్నారు. హీరేహాళ్ మండల కేంద్రంలోని పలు బేకరీలను తనిఖీ చేసి, పలు బేకరీలపై హాసన్ బేకరీ పై లీగల్ మెట్రాలజీ చట్టం 2009 30 సెక్షన్ ప్రకారం 10000 జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.ఇక పై వినియోగదారులను రైతులను మోసం చేస్తే లీగల్ మెట్రోలజీ ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## యువత ఉద్యోగ సంపాదనలో శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ తోడ్పాటు



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండలంలోని యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ముందడుగు వేస్తోంది.భూమి పూజ కార్యక్రమంనకు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మేన్ శివకృష్ణ హాజరుకానున్నారు.ప్రభుత్వ రంగ ఉద్యోగాల సంపాదన, గ్రూప్స్, కానిస్టేబుల్, ఎస్సై వంటి తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే యువతకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన ఉచిత శిక్షణ ఇచ్చేందుకు భవన నిర్మాణ పనులు ప్రారభించనున్నారు.విద్యార్థుల తల్లి,దండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గించాలనే సంకల్పంతో శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆఫీస్ భవన నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**యువకుడి మృతి పై అనుమానాలు వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లాలోని గార్లదిన్నె మండలం ఎగువపల్లి వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నగర శివారులోని కొడిమి ప్రాంతానికి చెందిన శర్మాస్ వలి(23) అనే యువకుడు మృతి చెందాడు. గుర్తుతెలియని వాహనం ఢీకొన్న సంఘటన లో యువకుడు తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. దీంతో హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. యువకుడి మృతి పై వారి కుటుంబ సభ్యులు అనుమానాలను వ్యక్తం చేశారు. కేవలం అతని శరీరంపై ఎలాంటి గాయాలు లేవని కేవలం కడుపు మీద మాత్రమే గాయాలు ఉన్నాయని వాటి ద్వారా మృతి చెందే గాయం కాదంటూ వారు తెలిపారు. వృత్తికి గల కారణాలను పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డిసిహెచ్ఎస్‌లో కలెక్షన్ కింగ్!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ క్రింది విధంగా వసూళ్లకు పాల్పడుతున్నారు తెలిసింది. అది కూడా పలువురు వద్ద నేరుగా ఫోన్ పేలు వేయించుకోవడం, కార్యాలయంలోనే మరికొందరితో నేరుగా డబ్బు తీసుకోవడం లాంటి వ్యవహారాలు నడుపుతున్నారని తెలిసింది. ఆ వసూళ్లు కూడా ఎలా ఉంటాయంటే ఆఖరికి ప్రజాప్రతినిధులు సిఫారసు చేసిన మేమింతే మాకు ఇవ్వాల్సింది ఇస్తేనే ఆ పని జరుగుతుంది అన్నట్లుగా అక్కడి పరిస్థితి తయారైందని అని తెలిసింది. ఆ వసూళ్లు కూడా ఎలా ఉంటాయంటే పెద్ద సారు విజయవాడ కోర్టుకు వెళ్లాలనీ, కార్యాలయంలో ఆడిట్ చేయించాలనీ, ఈ అధికారి పైన అయినా విచారణ జరిపించాలంటే దారి పొడవు ట్రాన్స్పోర్ట్ ఖర్చులు, నర్సింగ్ హెూమ్ లు నిర్వహించే ప్రభుత్వ వైద్యులు, వికలాంగుల సదరం సర్టిఫికెట్స్ జారీ చేసిన అప్పటి అధికారులతో కూడా భారీగా వసూళ్ల పర్వం సాగిందని తెలిసింది. అంతెందుకు ఇటీవల ఆ ఉన్నతాధికారి కుమార్తె వివాహం జరగగా అందుకుగాను రూ,లక్షలలో ఈ అక్రమాల వారిధి అయినా ఆ క్లార్క్ దగ్గరుండి అన్ని కలెక్షన్ లు చేశారట. ఇదే కాకుండా ఆ శాఖలోని హాస్పిటల్ డెవలప్ మెంట్ ఫండ్స్ లో కూడా చాలా వరకు గోల్మాల్ జరిగిందని తెలిసింది. ఆ వివరాలను, ఉన్నతాధికారి పేరు చెప్పి వసూళ్లు చేసిన ఆ క్లర్క్ వ్యవహారాలను మేజర్ న్యూస్ మరో కథనంలో పాఠకులకు వివరించే ప్రయత్నం చేసింది.

## రథసప్తమి సందర్భంగా చురుగ్గా.. రోడ్డు మరమ్మతు పనులు

**పయ్యావుల సోదరుల సహకారంతో బూదగవి సూర్య దేవాలయం వరకు గుంతలు పూడ్చివేత**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామం లో సూర్య దేవాలయం ప్రధాన రహదారికి తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెదేపా నాయకులు, సూర్య దేవాలయం సేవా సమితి అధ్యక్షు లు చిత్రగుడి చిరంజీవి, సేవా సమితి ప్రతినిధి మహేంద్ర గౌడ్ తెలిపారు. బుధవారం గ్రామంలోని సూర్య దేవాలయానికి వెళ్లే రహదారికి మరమ్మత్తు పనులు చేపట్టగా సూర్య దేవాలయం సేవా సమితి అధ్యక్షులు చిరంజీవి పనులను పర్యవేక్షించారు. ప్రధాన రహదారి పొడవునా ఏర్పడిన గుంతల కు ట్రాక్టర్లతో గరసు మట్టి తరలించి వాటిని చదును చేయించారు. రథసప్తమి సందర్భంగా స్వామి దర్శనార్థం హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు మరమ్మత్తు పనులకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు మరమ్మత్తు పనులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు సహకరిం చి తమ వంతు ప్రోత్సాహం అందించినందుకు గ్రామస్తుల తరపున సూర్యనారాయణ సేవా సమితి అధ్యక్షులు చిత్రగుడి చిరంజీవి, ప్రతినిధి మహేంద్ర గౌడ్, సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## బండి ఆనంద్‌కు తహశీల్దార్ కార్యాలయం బాంచన్..!!

▸▸ మొదటి పేజీ తరువాయి


సూర్య

మోసాల బండి..!

అనంతపురం నగరానికి కూత వేటు దూరంలో ఉన్న గ్రామాలలో దొంగ పట్టాలను పుట్టిస్తూ.. వాటిని లక్షలాది రూపాయలకు విక్రయించి కోట్లకు పడగలెత్తిన బండి ఆనంద్‌కు అనంతపురం తహసిల్దార్ కార్యాలయ వర్గాలు కొందరు బాంచన్ అంటున్నాయి. ఔను..!! బండి ఆనంద్ అనంతపురం సమీపంలోని నారాయణపురం, కొడిమి, ఉప్పరపల్లి తదితర ప్రాంతాల్లో తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగుల ముసుగులో ఉన్న ఇంటి దొంగలతో కలిసి అధికారుల ఫోర్జరీ సంతకాలతో నకిలీ పట్టా లను సృష్టించాడు. వీటిని అమాయక ప్రజలకు తక్కువ ధరలో నగరానికి దగ్గరలో ప్లాట్లు విక్రయిస్తున్నట్లు మభ్యపెట్టి సెంట్ లక్ష రూపాయలు చొప్పున విక్రయించాడు. ఇలా ఒకరి ద్దరికి కాదు.. పదుల సంఖ్యలో విక్రయించడంతో అతని బారిన పడ్డ బాధితులు లబోదిబోమంటున్నారు. ఇదే విషయాన్ని వారు తహసిల్దార్ కార్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. బండి ఆనంద్‌పై చర్యలు తీసుకోకపోగా ఉన్నతాధికారుల వద్దకు తమను వెళ్ళనివ్వ కుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బండి ఆనంద్ రావు మోసాలపై పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నా కూడా అధికారులు స్పందించడం లేదంటే ఇంటి దొంగలు ఎంతగా అతనిని కాపాడుతున్నారో తెలిసిపో తుంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులు బండి ఆనంద్ సృష్టించిన దొంగ పట్టాలపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తారా..?

## మాల్యంలో రోడ్డు పైకి మురికి నీరు రాకుండా చేయండి

**- మండల బిజెపి నాయకులు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలము మాల్యం గ్రామం నందు ఫిబ్రవరి నెల 3, 4, 5వ తేదీ వరకు శ్రీ సుంకులమ్మ దేవాలయం ఉత్సవాలు జరుగుతాయని 4వ తేదీన శ్రీ సుంకులమ్మ రథోత్సవం పురవీధుల గుండా రథోత్సవం కార్యక్రమం జరుగును. అయితే ఈ గ్రామం నందు పురవీధుల గుండా మురికి నీరు ఏరులై పారుతున్నది. కావున పంచాయతీ కార్యదర్శి శానిటేషన్ వారు మరియు ఎంపీడీవో దృష్టికి కనేకల్ మండల బిజెపి నాయ కులు తీసుకువెళ్లారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఇంజనీరింగ్ అసిస్టెంట్ హనుమంతు కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కే తిప్పేస్వామి మరియు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు మల్లయ్య చౌదరి, జిల్లా కార్యదర్శి విజయకుమార్, బిజెపి కార్యవర్గ సభ్యులు కే చిక్కన్న, బజరంగదళ్ మండల అధ్యక్షుడు రమేష్, క్రాంతి కుమార్ యాదవ్, సంతోష్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు కురుబ వంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు విలయతాండవం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పేరుకే పెద్ద ఆసుపత్రి ఇక్కడ అన్ని సమస్యల సుడిగుండంతో అటు రోగులకు వారి సహాయకులతో పాటు అనేకమందికి ఇబ్బందులను గురిచేయడంలో ప్రధాన పాత్రను పోషిస్తుంది. గతంలో ఉన్న అభివృద్ధి కమిటీని తొలగించి నూతన కమిటీని ఎన్నుకున్నారు ప్రస్తుతం వచ్చిన కమిటీ అయినా ఆసుపత్రి అభివృద్ధికి బాటలు వేస్తూ నిర్లక్ష్యంగా వైద్యాన్ని గాలిక వదిలేసిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటారని అదే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారి పట్ల పేద ప్రజలకు సరైన సకాలంలో వైద్యాన్ని అందిస్తారని కోరుకుంటున్నారు. వారి వ్యవహారంతో అటు ప్రభుత్వ పరువు ఇటు జిల్లా నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి పరువును నిలబెడతారని ఆశిద్దాం.

**నేడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం**

**గత సమావేశంలో నిర్దేశించిన లక్ష్యాలు గాలికి వదిలేశారు**

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిత్యం సమస్యలే ..**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**అందుబాటులో లేకుండా పోతున్న వైద్యులు**



### సమస్యలతో విలయతాండవం

కనీసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోకి రావడమే మొదలు ఓపి పొందాలంటే నరకయాతనను అనుభవించాల్సిందే. గత వారం రోజులుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అభ యాప్ ద్వారా ఓపి అందించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా రోగులు పడరాని పాట్లు పడుతున్నారు. క్యూ లైన్ లో నిలబడలేక సొమ్మసిల్లి పడిపోతున్న కనికరం లేని అధికారులు ఉండడంతో పరిస్థితి మరింత దిగజారిందని పూస గుచ్చినట్లు నేటి దినపత్రిక సూర్య కథనాలను ప్రచురించింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోగుల పాలిట అది శాపంగా మారింది. వాటిని సరిదిద్దాల్సిన అధికారులు తప్పును తాము చేస్తాం ఏమి చేసుకుంటారో చేసుకోండి అని నీచమైన నికృష్టమైన వ్యవహారంతో నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. కనీసం రోగులకు వైద్యం అందించాలన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.

### మౌలిక వసతుల కల్పనలో తీవ్ర నిర్లక్ష్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తగినన్ని మలమూత్ర విసర్జన కేంద్రాలు, కనీసం నీటి వసతుని కూడా కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్యం మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నిత్యం రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఎటు చూసినా సమస్యలే తాండవిస్తున్నాయి. అత్యవసర సందర్భంలో నీటి కోసం ఆసుపత్రి బయట అధిక సంఖ్యలో డబ్బులు వేచించి కొనుగోలు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. దానిపై ఎలాంటి అవగాహన లేని అధికారులు వాటి కల్పనలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు.

### ఆదాయానికి గండి

ఇటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తో పాటుగా దాని అదం అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి ప్రధాన ఆదాయ వనరును పూర్తిగా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా పార్కింగ్ వ్యవహారం దీనికి తోడు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న అనేక వ్యాపార సముదాయాలు వాటికి రావాల్సిన నెలసరి అద్దెల వసూలు విషయంలో కనీసం చర్యలు కూడా తీసుకోవడం లేదంటూ విమర్శిస్తున్నారు. దీంతోపాటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఎలాంటి సంబంధం లేని ఇతర శాఖలకు సంబంధించిన కార్యాలయాలు ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్నాయి వాటిపై ఎలాంటి ఆదాయ వనరును కూడా చేకూర్చుకోలేకపోవడం దారుణం అంటూ విమర్శిస్తున్నారు.



### సకాలంలో అందుబాటులో లేని వైద్యులు

సాధారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్యులు వైద్య సేవలను అందించాలని నిబంధనలు ఉన్నాయి. కానీ ఏ ఒక్క రోజు కూడా వారు ఈ నిబంధనలను పాటించిన పాపాన పోవడం లేదు. 10 గంటలకు వచ్చి 11:30 గంటల సమయంలో ఎవరికి వారు వెళ్ళిపోతున్నారు. మధ్యాహ్నం సమయంలో రెండు నుంచి నాలుగు గంటల వరకు ఓపి కొనసాగుతున్న వాటిలో కేవలం వైద్య విద్యను అభ్యసిస్తున్న అండర్ గ్రాడ్యుయేట్లు మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని విమర్శిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే వారు దానిని దాటి వేయడం తప్ప సరైన సమాధానం చెప్పకుండా ఎవరికి వారు చోద్యం చూస్తున్నారు.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో

రోగులను తరలించేందుకు వినియోగించే వీల్ చైర్ లతో పాటు, స్ట్రెచ్చర్లు అందుబాటులో లేక రోగులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. వీటికి తోడు ఆయా ప్రాంతాలలో చిన్నపాటి మరమ్మతుకు గురైన వాటిని నిరుపయోగంగా ఎక్కడికక్కడ పడేశారు. వాటిని మరమ్మతు చేస్తే వినియోగించుకోవాలనే కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయా ప్రాంతాలలో నిరుపయోగంగా పడేసిన అనేక వైద్య పరికరాలు ఆసుపత్రి ప్రాంగణంలో పెద్ద ఎత్తున కనిపిస్తాయి.

### పని వేళలు పాటించని ఉద్యోగులు

ఇటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనూ అటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోనూ సిబ్బంది ఉద్యోగులు ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిలో భాగంగా ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉండగా వారు వైద్యులు తో సమానంగా ఉదయం కనిపించి సాయంత్రం కనీసం విధులలో కూడా ఉండడం లేదంటూ విమర్శిస్తున్నారు. వారిని పర్యవేక్షించేవారు లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారి పోయింది.

### చోరీలతో రోగులు సతమతం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం చోరీలు కలకలం రేపుతున్నాయి. రోగులను వారి సహాయకులను మోసం చేస్తున్న సంఘటనలు కూడా అడపాదడపా చోటు చేసుకుంటున్న వాటిపై ఎలాంటి దృష్టి పెట్టని అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండడం అదేవిధంగా లక్షలకు లక్షలు ధారపోసి సెక్యూరిటీ సిబ్బందిని నియమించిన వారు తమ విధులలో చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా రోజుకు ఒక దొంగతనం రోజు ఒక ద్విచక్ర వాహన చోరీ ప్రతి గంటకు ఒక సెల్ ఫోన్ దొంగతనం జరగడం ఆనవాయితీగా మారింది. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మరింత దిగజారి వ్యవహరిస్తుండడంతో వ్యవహారం రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తోంది. ఇప్పటికైనా వీటిపై కట్టడి చేయాలని రోగులు కోరుతున్నారు.

### పర్యవేక్షణ లేని దౌర్భాగ్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి ఆయా శాఖలలో ఉన్న ఉన్నతాధికారులు కేవలం కార్యాలయాలకు మాత్రమే పరిమితమై ఇష్టమొచ్చినట్లు విధులు నిర్వహిస్తున్నారు. సిబ్బంది ఉద్యోగులపై కనీస ఆజమాయిషి కూడా లేకుండా ఉన్నతాధికారి ఉండడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని బహిరంగంగానే విమర్శించుకుంటున్నారు. దీనికి తోడు కొందరు ఉన్నతాధికారులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తుండడంతో ఆసుపత్రి పరిధిలో గ్రూపు రాజకీయాలతో ఆసుపత్రి వ్యవహారం మొత్తం అత్యంత దౌర్భాగ్యంగా భ్రష్టు పట్టింది. కనీసం రోగులకు వైద్య సేవలు అందుతున్నాయి ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో అవగాహన లేని సంఘటనలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్నాయి.

**గతంలో చేసిన అనేక తీర్మానాలను దృష్టిలో పెట్టుకొని వాటిపై ఈ సమావేశంలో ఏ మాత్రం చిత్తశుద్ధితో వ్యవహరిస్తారనేది వేచి చూద్దాం.**

---

## మేము బడా..!

# మా జోలికి వస్తే ఎవరికైనా దడ!!

▸▸ మొదటి పేజీ తరువాయి

మరీ ముఖ్యంగా ఏ ఉన్నతాధికారి కూడా వారి జోలికి వెళ్లరు. వారంతా బడా.. వారి జోలికి వెళ్తే ఎవరికైనా ధడే అనేంత స్థాయిలో అనంతనగరంలో మితిమీరు తున్నాయట అక్రమ కట్టడాలు. ఆ పెద్దలకు అనుగుణం గానే అనంతనగరంలో వ్యవహారం నడుస్తూ ఉండడం మరో విశేషం. కేవలం అనంత నగరంలో ప్లానింగ్ అధికారులు చిన్నాచితక , పేద, మధ్యతరగతి కుటుం బాలు ఏర్పాటు చేసుకునే నిర్మాణాలపై మాత్రమే పెత్తనం చెలాయిస్తూ దబాయింపు పర్వం సాగిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. అదే కలవారు బడా ఆసాములైతే కళ్ళ ముందే ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవి డిగా బహుళ భవంతులు నిర్మాణాలు చేపడుతున్నా వారి వద్దకు వెళ్లి నమస్కారాలు పెట్టి తిరిగి వస్తూ ఉండడం ఇక్కడ మరో విశేషం. ఇంకా ఎవరైనా ఉన్నత అధికారు లు నిజాయితీగా చర్యలు తీసుకుందామని ఒక అడుగు ముందుకు వేస్తే అనంతలోని ఓ ప్లానింగ్ అధికారిణి తాను నిజాయితీగా పనిచేస్తున్నానని డ్రామాలాడేలా మొదట నోటీసు పంపించి, తర్వాత ఉన్నతంగా ఉన్నత అధికారులు అందిస్తుంది. అప్పటికి నిర్మాణాలు సాగుతూనే ఉంటాయి అయినా మళ్లీ పొరపాటున ఎవరైనా ఉన్నతాధికారి ప్రశ్నిస్తే సార్ ఆ భవంతికి ఛార్జ్ షీట్ దాఖలు చేశాము వారందరికీ కోర్టుకు లాగి 100% పన్ను వసూలు అయ్యేలా చర్యలు తీసుకుంటాము అంటూ అక్కడితో ఆ కథను సమాప్తం చేస్తారు. పాపం ఇది తెలియని ఎందరో మీడియా మిత్రులు పత్రికల్లో ఆధారాలతో ఎన్ని కథనాలు రాసిన ఉన్నతంగా ఉన్నతాధికారులను ఇక్కడి ప్లానింగ్ అధికారులు బురిడీ కొట్టిస్తూ ఫలితం లేకుండా చేస్తున్నారనీ తెలిసింది.



అదే కమలా నగర్‌లో దాని ఎదురుగా మరొకటి అనధికారిక సెల్లార్ తో అనధికారిక నిర్మాణం



ఓ మహిళా బిజెపి నాయకురాలు పేరుతో...అనంతపురం కమలానగర్ లో ఎమరాల్డ్ హెూటల్ పక్కన అనధికారిక సెల్లార్ తో అనధికారిక నిర్మాణం



ఈ కనిపిస్తున్న బహుళ భవంతి పూర్తిగా అనధికారికం, ఎలాంటి నగరపాలక అనుమతులు తీసుకోకుండా రూ. లక్షల్లో పన్నుకు పంగనామం పెట్టి ఇలా..ఇది ఓ మాజీ సిటీ కేబుల్ నిర్వాకుడిది అని తెలిసింది, దీని వెనక ఓ మాజీ ఎమ్మెల్యే హస్తము ఉన్నట్లు సమాచారం.

### ఒక్కో అక్రమ నిర్మాణానికి ఒక్కో రకమైన రేట్ ఫిక్స్!!

అనంతపురం నగరంలో చాలావరకు అనధికార నిర్మాణాలు వెలుస్తున్నాయి. నూటికి 99 అనధికారిక సెల్లార్లతో, నూటికి 99 సెట్ బ్యాక్స్ ఫుల్ డివియేషన్స్తో, ఒకలా అనుమతి తీసుకొని మరోలా సాగే నిర్మాణాలు, రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్ సాగే నిర్మాణాలు, 14 శాతం పన్ను లేకుండా అనుమతులు, డీమూడ్ అనుమతులు ( ఏమి చేయకుండా రోజుల తరబడి మౌనంగా ఉంటే ఆ ఫైలు దానంతకు అదే అనుమతి పొందడం ), ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలకు అనుమతులు , ప్రభుత్వ స్థలాల్లో జరిగే నిర్మాణాలను చూసి చూడనట్లు ఉంటే ఇంకో రకమైన వసూళ్లు ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే విచ్చలవిడిగా ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తూ సొంత ఖజానా నింపుకుంటున్నారు కొందరు అధికార పాలకులు. వాటి వివరాలను ఎంతో సాహసో పేతంగా “మేజర్ న్యూస్ ” అందరికీ అర్థమయ్యేలా ఆధారాలతో మరి కొన్ని కథనాలను ప్రచురించి వివరించే ప్రయత్నం చేస్తుంది.



అదే ఆర్డిటి ఎదురుగా మరో హాస్పెటల్ నగరపాలక నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక నిర్మాణం



రాంనగర్ 80 ఫీట్ రోడ్డు నీరు ప్రగతి వనం ఎదురుగా అలాగే కొంచెం ముందుకు వెళ్తే... నగరపాలక నిబంధనలకు విరుద్ధంగా, మరోవైపు నిర్మాణంలో ఉండగానే ప్లాట్లు సేల్ కు పెట్టిన దృశ్యం

# పాత్రికేయులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్షమాపణ చెప్పాలి

## – సిపిఐ జిల్లా కార్యదర్శి సి .జాఫర్ డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మీడియాపై గుమ్మనూరు వ్యాఖ్యలు క్షమించరానిదని, పాత్రికేయులకు క్షమాపణ చెప్పాల ని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ డిమాండ్ చేస్తూ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గెలిచిన తర్వాత అహంకారంతో తనపై అసత్య వార్తలు రాసినందుకు పాత్రికేయులను రైళ్ల పట్టాలపై పండ పెట్టేందుకు కూడా వెనకాడనని చెప్పడం ఆయన పత్రికా స్వేచ్ఛను అనగదొక్కడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. పాత్రికేయులపై గుమ్మనూరు చేసిన వ్యాఖ్యలు తక్షణమే వాటిని వెనక్కి తీసుకొని పాత్రికేయులకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేస్తుందన్నారు. ఒక శాసన సభ్యుడిగా హుందాగా మాట్లాడాల్సిన మీరు ఈ విధంగా మాట్లాడడం అనంత జిల్లాలో మీకు రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. పాత్రికేయులకు తన సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తే ఉద్యమిస్తాం...

## – ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, సిరాజుద్దీన్




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ విధానాలను నిర్వీర్యం చేసే ప్రభుత్వ విధానాలపై ఉద్యమిస్తామని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాయల్ వెంకటేష్, సిరాజుద్దీన్ లు హెచ్చరించారు. బుధవారం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు రాష్ట్ర పూర్వ కార్యదర్శి నరసింహులు తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ జీవో నెంబర్ 117 రద్దు స్థానంలో చేపడుతున్న ప్రక్రియని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రత్యామ్నాయంగా 3, 4, 5 తరగతులను యధావిధిగా ప్రాథమిక పాఠశాలలోకి కలిపి పూర్వస్థితిని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల వినతులలో హేతుబద్ధత కూడా చూడకుండా తిరస్కరించడం సబబు కాదన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో విధానాలను అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఏపీటీఎఫ్ శాఖ తరపున హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, నరేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వల్లి, కౌన్సిలర్ వెంకటరమణ, ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, రామ్మూర్తి హనుమంతు హిమగిరి ప్రసాద్ ఫక్రుద్దీన్ నస్రుల్లా రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి కుల గణనపై భారీ ర్యాలీ విజయవంతం చేయండి

## – బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సంపంగి గోవర్ధన్



కదిరి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు, రాష్ట్ర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కుమార్ అధ్యక్షతన ఫిబ్రవరి 9న గుంటూరు చుట్టూ బిసి కులాల జనగణన, సమగ్ర జనగణన జరగాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే జరిగే ర్యాలీని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసి ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్ కోరారు. బుధవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు మీడియాతో మాట్లాడుతూ బిసిల యాభై శాతం రిజర్వేషన్, విద్యా, ఉద్యోగ, ఆర్థిక సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు పొందాలంటే బిసి కుల గణన అవసరం అని ఎన్నో ఏళ్లుగా బిసి కుల గనన, సమగ్ర జనగణ చేయాలని పోరాటం చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని గుంటూరులో జరిగే కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తల శ్రీనివాసులు, బిసి ప్రచార కమిటీ నాయకులు గంగాధర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న సామాజిక తనిఖీపై ప్రజావేదిక



అగళి మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులకు సంబంధించి 18వ ఉడత సామాజిక తనికి ప్రజావేదిక ను ఫిబ్రవరి 1వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యాదవేంద్ర తెలిపారు. తేదీ 1.4.2023 నుంచి తేదీ 31. 3. 2 0 2 4 వరకు అగళి మండలంలో జరిగిన మొత్తం 578 పనులకు గాను రూ.5.36 కోట్ల వ్యాయానికి ఉపాధి పనులకు సంబంధించి వారం రోజులుగా క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ బృందం వారు తనిఖీ చేసిన రిపోర్టును ప్రజావేదికలో వెల్లడిస్తారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, కూలీలు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

# రోడ్డు నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు

## – జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఎంవీఐ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రతి వాహన దారుడు రోడ్డు నిబంధనలను పాటించి తీరాలని , అలా కాకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని , చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం తన కార్యాలయంలోస్కూల్ బస్సు డ్రైవర్లు , వారి సహాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా ఈ మధ్య జరిగిన స్కూల్ బస్సు ప్రమాదమే అందుకు ఉదాహరణ అన్నారు. డ్రైవర్ పరధ్యానంగా ఉంటూ వై జంక్షన్లో ఉన్న మలుపు వద్ద అతివేగంతో బస్సు ను తిప్పడం వల్లనే రోడ్డు పక్కన గోతిలో పడిపోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ఘటనతో డ్రైవరును అరెస్ట్ చెయ్యడమే కాకుండా ఆయన లైసెన్స్ ను తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా స్కూల్ యాజమాన్యం పైన తగిన చర్యలు తీసుకోవలసిందిగా విద్యాశాఖ అధికారులకు సిఫారసు చేశామన్నారు. కావున వాహన డ్రైవర్లు అందరూ వాహనం నడిపే సమయంలో పూర్తి ఏకాగ్రతతో వ్యవహరించాలని సూచించారు.అంతే కాకుండా ఉదయం వాహనం బయలుదేరినప్పుడు వాహనానికి సంబంధించిన బ్రేకులు, టైర్లు మరియు స్టీరింగ్ లాంటి పరికరాలను ఒక్కసారి తనిఖీ చేసుకొని ప్రయాణానికి బయలు దేరాలని తెలిపారు. వాహనము బయలుదేరినప్పుడు ఏవైనా ఇబ్బందులు గమనించినా, కొంత ఆలస్యం అయినా వాటిని సరిచేసుకోవాలన్నారు. ఆలా కానీ పక్షంలో ప్రయా ణం రద్దు చేసుకోవాలని ఆ విషయము యజమాని దృష్టికి తీసుకెళ్లాల న్నారు. అదే విధంగా విద్యార్థులను వాహన సామర్థ్యానికి మించి ఎక్కించుకోకూడదని, ఎట్టిపరిస్థితుల్లోనూ మద్యం మరియు ఇతరత్రా మత్తు పదార్థాలు సేవించి వాహనము నడపరాదని ఆయన హెచ్చరించారు. పిల్లల సురక్షితమైన ప్రయాణమే మన ధ్యేయంగా ఉండాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ స్థలంలో అన్యాక్రాంతంగా భవంతుల నిర్మాణం

## – అధికారుల ఆదేశాలను సైతం ఖాతరు చేయని వైనం



చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ మండల కేంద్రం నందు సచివాలయం ముందు భాగంలోనే పంచాయతీ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న ఓ భవంతి యజమాని చేస్తున్న నిర్వాకము వల్ల ఓ పేద కుటుంబానికి తమ ఇంటికి వెళ్లడానికి కూడా రోడ్డు లేకుండా చేశారు. ఇదేమి అన్యాయమని సదరు అధికారుల వద్ద మొరపెట్టుకున్న ఆ పేద కుటుంబాన్ని ఎవరూ కూడా దయ తలచలేని పరిస్థితి అయితే వారు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించడంతో ఇప్పుడు వేసుకున్న పునాదిపైనే నిర్మాణాలు చేపట్టాలని క్రింది వైపు నిర్మాణాలు చేయవద్దని పోలీసులు, పంచాయతీ కార్యదర్శి సూచించారు. బాధితురాలు బోయ ఆదిలక్ష్మి మాట్లాడుతూ వర్షాకాలంలో చుట్టూ ఉన్న ఇండ్ల పైనుండి వర్షపు నీరు అంతా ఇక్కడికే వచ్చి చేరుతుందని క్రింది వైపు నిర్మాణాలు చేయడం వల్ల ఆ నీరు మొత్తం వీధిలో ఉన్న ఇళ్లల్లోకి వస్తాయని వీధిలో ఉన్న వారందరూ మొరపెట్టుకుంటున్నారు. అందువల్ల స్థానిక అధికారులు, నాయకులు దయతలిచి మాకు సహకారాన్ని అందించాలని వేడుకుంటున్నారు. అయితే కొంతమంది పెద్ద మనుషులు దీన్ని రాజకీయం చేస్తూ భవంతి యజమానికి వత్తాసు పలుకుతూ ఎవరు ఏమైనా పర్వాలేదు నీకు మేము ఉన్నాం ఎవడు వస్తాడో మేము చూస్తాం అంటూ ఆ భవంతి యజమానికి భరోసా ఇచ్చి ఆ పేద వారిపైకి రెచ్చగొట్టి ఉసిగొల్పుతున్నారు. అన్యాక్రాంతం అయిపోతున్న ఆ పంచాయతీ స్థలాన్ని కాపాడకపోయినా పర్వాలేదు కానీ ఆ పేదవారి ఇంటికి కూడా దారి లేకుండా ఆ చిన్న వీధిలోకి కూడా దారి లేకుండా చేస్తూ ఉండడం ఎంత అన్యాయం అంటూ స్థానిక ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

### పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి వివరణ

చెన్నేకొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామిని వివరణ కోరగా ఇంతవరకు మేము ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. అయితే ఆ వీధిలో ఉన్నటువంటి వారి ఫిర్యాదు మేరకు. కట్టడం పునాది వరకు మాత్రమే కట్టుకోవాలని తెలపడం జరిగిందన్నారు.



# పిహెచ్ఆర్సి రాయలసీమ జోన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎస్ హాఫీజ్ నియామకం




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ప్రజా మానవ హక్కుల పిహెచ్ఆర్సి, రాయలసీమ జోన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శిగా హిందూపురం పట్టణానికి చెందిన డాక్టర్ ఎస్ హాఫీజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అనంతపురం పట్టణంలో పిహెచ్ఆర్సి జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నాగేంద్ర, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సైపుద్దిన్, సత్య సాయి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ చేతు అధ్యక్షులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన రాయలసీమ జోన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన వంతుగా మైనార్టీ సమస్యల పరిష్కారం దిశగా ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు పెళ్లిరోజు వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అభిమానుల ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టి, గజమాలతో దీపికా వేణు రెడ్డి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, వైస్ ఛైర్మెన్ జబీఉల్లా, కౌన్సిలర్లు మహేష్ గౌడ్, రామచంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ మార్కెట్ చందు, జనార్దన్ రెడ్డి, మనేసముద్రం గిరి, వార్డు ఇన్చార్జులు అయో బిగ్, సహారా బాను, ఫారూఖ్, ఆసిఫ్ ఖాన్, డిష్ చాంద్, మనోజ్ మింటు, సడ్లపల్లి శబరీష్ రెడ్డి, కురుబ శ్రీనాథ్, శ్రీరాములు, కవిత, ఇనాయత్, బాబాజాన్, శంకరయ్య, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి సమస్య రానివ్వొద్దు

**-సమస్యాత్మక గ్రామాలు గుర్తించి..**
**ఇప్పటి నుంచే చర్యలు తీసుకోండి**
**-ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల్లో తాగునీటి సరఫరా గురించి చర్చించారు. ఈ మూడు మండలాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉందా అని ఆరా తీశారు. అయితే అధికారులు ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. అక్కడ గ్రామస్థుల అవసరం మేరకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బోర్లలో నీరు తగ్గితే.. వాటిని మరింత లోతుగా తవ్వే విధంగా చూస్తామన్నారు. రైతుల పొలాల నుంచి సరఫరా చేసే మార్గాలను కూడా పరిశీలిస్తున్నట్టు వివరించారు. ముందు జాగ్రత్తగా ఇప్పటి నుంచి తాగునీటి గురించి దృష్టి సారించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ప్రతి రోజు సమస్యాత్మక ప్రాంతాల్లో పరిస్థితి ఏంటన్నది చూడాలన్నారు. మరోవైపు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ఈ మూడు మండలాల పరిధిలో ఇంటింటికీ తాగునీరు అందించే పథకం గురించి ఆరా తీశారు. 340కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్రమైన ప్రణాళిక ఉండాలన్నారు. భవిష్యత్ లో ఈ ప్రాంతానికి తాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. ప్రజలకు ఎక్కడ ఏ ఇబ్బంది ఉన్నా.. అధికారులు స్పందించాలని ఆమె వివరించారు.

## దుకాణాలపై మున్సిపల్ అధికారుల దాడి

**-70 కేజీల ప్లాస్టిక్ కవర్లుస్వాధీనం**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ గాంధీనగర్, అంజుమన్ సర్కిల్లోగల దుకాణాలపై మున్సిపల్ ప్రమోద్కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్లాస్టిక్ వాడకం, విక్రయాలపై ఆకస్మిక దాడులను నిర్వహించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్, కేశవ, సచివాలయ సిబ్బంది దుకాణాలపై దాడులు నిర్వహించి ప్లాస్టిక్ నిల్వలను తనిఖీ చేసి 70 కేజీల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని వివిధ దుకాణాదారులకు రూ.10వేలు జరిమానా విధించారు. ఇకపై ప్లాస్టిక్ విక్రయించిన జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని దుకాణదారులకు హెచ్చరించారు.

## దేవాలయ అభివృద్ధి కోసం

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి వినతి

పుట్లూరు,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో పురాతన దేవాలయ అభివృద్ధికి సహకరించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనగొండ్ల రాజేష్ కి వినతి పత్రం అందించారు. పుట్లూరు మండలంలోని ఎంపీడీఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి గుడికి కేవలం గర్భగుడి మాత్రమే ఉన్నదని అదీ కూడా ధీఫారంలో వున్నదని గుడికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు ఆలయ అభివృద్ధికి సహకరించాలనివినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, నార్పల మాజీ మండలాధ్యక్షుడు అయ్యప్ప, సుబ్బరాయుడు,కమ్మరి కాశీ విశ్వనాథ్, రామిరెడ్డి, నరసింహారెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుల పేరుతో విద్యార్థులను ఒత్తిడి చేయవద్దు





**-హాకీ ముగింపు కార్యక్రమంలో పరిటాలశ్రీరామ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** –చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యం విద్యార్థులను చదువులు, ర్యాంకులు, ఉద్యోగాల పేరుతో తల్లిదండ్రులు ఒత్తిళ్లకు గురిచేయవద్దని నియోజకవర్గటీడీపీ ఇన్ఛార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. అనంతపురం ఆర్డీఓ క్రీడామైదానంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ జిల్లా జూనియర్ ఉమెన్ హాకీ చాంపియన్ షిప్ పోటీలు బుధవారం ముగిశాయి. ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ మెమోరియల్ పేరుతో నిర్వహించిన పోటీలు 13వ సారినిర్వహించారు. ఈ పోటీల్లో 17 జట్టు పాల్గొన్నాయి. ఫైనల్లో సత్యసాయిజిల్లా జట్టు విజేతగా నిలిచింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన పరిటాలశ్రీరామ్ విజేతలను అభినందించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ...ఆర్డీటీ సంస్థ గత 20ఏళ్లగా ఈ పోటీలు నిర్వహించడం ఎంతో అభినంద నీయమన్నారు. కేవలం హాకీ మాత్రమే కాకుండా గత మూడు దశాబ్దాలుగా ఎంతోమంది క్రీడాకారులను అందించిందన్నారు. తల్లిదండ్రులఆలోచన విదానంలో చాలా మార్పులు రావాలని, పిల్లలకు చదువుతోఆటు క్రీడలు కూడా చాలాముఖ్యమన్నారు. క్రీడల్లో పాల్గొంటే శారీరక దృఢత్వంతో పాటుమానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. అదేవిదంగా ఏ క్రీడలోనైనా గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. మీరు క్రీడల్లో చూపిన పోరాట స్ఫూర్తిని జీవితంలో కూడా చూపించాలన్నారు. ఇలాంటి అవకాశాలను కల్పిస్తున్న ఆర్డీటీసంస్థ భవిష్యతు లో మరిన్ని కార్య క్రమాలు నిర్వహించాలని పరిటాలశ్రీరామ్ విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోషియేషన్ జిల్లా ఉపాద్యక్షుడు బంధనాధం సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం తనిఖీ

**- రెవిన్యూ డివిజనల్ అధికారి మహేష్**



**రామగిరి మేజర్ న్యూస్ :** మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం ధర్మవరం రెవిన్యూ డివిజన్ అధికారి మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవిన్యూ కార్యాలయంలోని రికార్డు గది, మండల రిజిస్టర్ లను పరిశీలించారు. విధులలో ఎలాంటి ఆలస్యం వహించ రాదని, ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులందరూ సమన్వ యంతో పనిచేయాలని రెవెన్యూ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ,డిప్యూటీ తహసిల్దార్, ఆర్ ఐ లు, విఆర్వోలు పాల్గొన్నారు.

## నిబంధనలు తప్పక పాటించాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పక పాటిం చాలని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి సూచించారు. బుధవారం స్థానిక మార్కెట్యార్డ్ వద్ద లారీ డ్రైవర్లు, క్లీనర్లకు రోడ్డు భద్రతానిబంధనల గురించిచకి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. లైసెన్స్ తప్పక తీసుకోవాలన్నారు.వేగంగా వాహనాలను నడపరాదన్నారు. దీని వల్ల ఏదైనా ప్రమాదాలు జరిగితే బాధపడేది మీ కుటుంబసభ్యులేనన్నారు.

## రెన్యుబుల్ ఎనర్జీపై ఉచిత శిక్షణ

**ధర్మవరం మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పీఎంకెవివై4.0, స్కిల్ ఇం డియా వారిసహకారంతో స్థానిక రేగాటిపల్లి రోడ్డు పక్కనగల వివేకానంద డిగ్రీ కళాశాలలో సోలార్ పీవీసెల్ తయారీ టెక్నీషియన్పై అబివ్రిట్టి సంస్థ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ కరణం హర్షవర్ధన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణను ఇంటర్ చదివి 16 నుంచి 24 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు అర్హులన్నారు. శిక్షణ అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు సోలార్ ఎనర్జీ సంస్థలలో ఉద్యోగాలకు అర్హులవుతారన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ పరిదిలోనివిద్యార్థులు,నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్లను 6305636255, 9052984089 సంప్రదించాలన్నారు

## మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

**- కదిరి ఎక్సైంజ్ సి ఐ వీరారెడ్డి సీఐ**

**కదిరి, మేజర్ న్యూస్:**కదిరి ఎక్సైంజ్సర్కిల్ పరిధిలో ఉన్న ఈడిగ, గౌడ కులాల వారికి రెండు మద్యం షాపులు కేటాయించినట్లు కదిరి ఎక్సైంజ్ సిఐ వీరారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కదిరి పట్టణంలో గౌడ కులస్తులకు ఒక షాపు, నంబులపూలకుంట మండలంలో ఈడిగ లకు ఒక షాపు కేటాయించినట్లు వివరించారు. ఈనెల 27వ తేదీ నుండి ఆయా కులాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫిబ్రవరి 5న షాపుల లాటరీ పద్ధతి తో కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. కదిరిలో మద్యం షాపుకు లైసెన్స్ రుసుము 65 లక్షలు,ఎన్ పి కుంట మండలంలో 55 లక్షలు అని, ఇప్పటికే రెండు ఇన్స్టాల్మెంట్ లు పూర్త య్యాయని, ఇందులో ఎనిమిది నెలలకు మాత్రమే మొత్తం చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఐదో తేదీ షాపులను కేటాయించడం జరుగుతుందని, సర్కిల్ పరిధిలోని గౌడ ఈడిగ కులస్తులు మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## చిల్లవారిపల్లెలో

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పునః పరిశీలన



**తాడిమరి, మేజర్ న్యూస్ :** తాడిమరి మండలంలో చిల్లవారి పల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందుతున్న దివ్యాంగులను స్పెషల్ ఆఫీసర్ వైద్యులు నరసింహారెడ్డి ,చైతన్య. హరిత పరిశీలించారు అందులో వారు దివ్యాంగుల యొక్క పరిస్థితిని అలాగే వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు అదేవిధంగా పింఛన్ పొందుతున్న తీరు దానికి సంబంధించిన ధ్రువపత్రాలను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్య సిబ్బంది జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు

# నేడు అగళిలో వైకాపా కార్యకర్తల సమావేశం



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి లోని శ్రీ శంకరేశ్వర స్వామి దేవాలయం వద్ద గురువారం ఉదయం 11:30 గంటలకు మండలంలోని వైకాపా కార్యకర్తలతో సమావేశం నిర్వహించబడునని అగళి మండల వైకాపా కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరవుతున్నట్లు కన్వీనర్ తెలిపారు. కావున మండలంలోని వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు, ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, జెసిఎస్ ఇన్చార్జిలు, ఎంపీటీసీలు, సర్పంచులు ,వైస్ సర్పంచులు, వార్డు మెంబర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం అధ్యక్షులు, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ డీలర్లు,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యకర్తలు మరియు నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు.

# వన్ అండ్ ఓన్లీతో స్వచ్ఛమైన ఫ్యాషన్ మ్యూజిక్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రతి నగరంలో టూర్ విలక్షణమైన వ్యాఖ్యానాలు సృష్టిస్తూ కొత్త నగరాలకు తన మార్గాన్ని వ్యాప్తి చేస్తుంది. బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఇప్పటివరకు తమ అత్యంత గొప్ప ఎడిషన్ విడుదల చేసింది. ఫ్యాషన్ కేవలం ప్రారంభం మాత్రమే అయినా దవన్అండ్ ఓన్లీ ప్రపంచాన్ని సృష్టిస్తుంది. ఈ టూర్ యొక్క 2025 ఎడిషన్ అసాధారణమైనదిగా మారిన ఆధునికమైన అవతారాన్ని విడుదల చేస్తుంది అంతర్జాతీయ ఫ్యాషన్ మ్యూజిక్ స్వచ్ఛమైన ఆశ్చర్యాన్ని ప్రేరేపించే వినోదంలో గొప్ప ప్రదర్శనలు తెస్తోందని నిర్వాహకులు చెప్పారు.




# పాలినేనివారిపల్లిలో తాగునీటి సమస్య

## – వ్యవసాయ బోరు బావుల వద్దకు గ్రామస్తులు పరుగులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాలినేనివారిపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొంది. గ్రామంలో తాగునీటి బోరు మరమ్మతులకు నోచుకుందని, బోరు మరమ్మతుకు నోచుకోవడంతో వ్యవసాయ బోర్ల వద్దకు ప్రతిరోజు గ్రామస్తులు ఉరుకుల పరుగులతో వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోంది. బోరు మోటారు మరమ్మతుకు విషయం సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిసినా కూడా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజులు గడుస్తున్న సమస్య పరిష్కారం కాకపోవడంతో తాగునీటి కోసం సమీపంలోని వ్యవసాయ బోరు వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గీత కులాల వారికి 9 మద్యం షాపులు కేటాయింపు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గీత కులాలకు సత్యసాయి జిల్లా లో 9 మద్యం దుకాణాలను కేటాయించారు. జిల్లా జనాభా ఆధారంగా గౌడ 1 షాపు, గౌడ్ 1, ఈడిగ 7 షాపులు కేటాయించడం జరిగింది ఇందులో కేటాయించిన మద్యం షాపులు హిందూపురం మున్సిపాలిటీ 1, ధర్మవరం మున్సిపాలిటీ 1, కదిరి మున్సిపాలిటీ, హిందూపూర్ రూరల్ 1, పెనుగొండ రూరల్ 1, తాడిమర్రి 1, పుట్టపర్తి రూరల్ 1, ఎన్ పి కుంట 1 కేటాయించినట్లు ఎక్సైంజ్ సూపర్డెంట్ గోవింద నాయక్ తెలిపారు గీత కార్మికులు ఫిబ్రవరి 5 సాయంత్రం 5 గంటల వరకు అప్లై చేసుకోగలరని తెలియజేశారు. అప్లికేషన్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 6వ తేదీ ఉంటుందని, ఫిబ్రవరి 7వ తేదీ పుట్టపర్తి లోని జానకిరామయ్య కళ్యాణమండపం నందు కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా డ్రా చేయబడును ఈ సదవకాశాన్ని జిల్లాలో ఉన్న గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఎక్సేంజ్ సూపర్డెంట్ గోవింద నాయక్ తెలియజేశారు

# సీఎం కోఆర్డినేటర్‌ను కలిసిన టిడిపి నాయకులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల కేంద్రంలో బుధవారం బుక్కపట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు సీఎం కోఆర్డినేటర్ రాయలసీమ జోన్ నాగభూషణం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు పూలమాలలు వేసి సన్మానించారు ఈ కార్యక్రమం లో  ం పార్టీ నాయకులు అంజి, నజీర్, అశోక్, సూరి సంజీవ్ ఫణీంద్ర పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు

## – జనవరి 31 శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం

## – ఆర్యవైశ్య రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు..

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** జనవరి 31వ తేదీన శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం. ప్రభుత్వానికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగవల్లి వెంకటేశప్ప (నాగల్లి రాజు) కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా బుధవారం నాడు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ శివలింగ తాత మఠం నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా నాగల్లి రాజు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ప్రతి ఏటా మాఘ శుద్ధ విదియ నాడు నిర్వహించడం ఆర్యవైశ్యుల సాంప్రదాయం ఈ సందర్భంలో ఎన్నికల ముందు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువగలం రథసారథి ప్రస్తుత మంత్రి లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరగా ఆనాడు కూటమి ప్రభుత్వం విడుదల చేసినటువంటి మేనిఫెస్టో నందు ఈ అంశాన్ని పొందుపరచడం



జరిగినది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించేందుకు జీవో నంబర్ 181 ద్వారా ఉత్తర్వులు ఇవ్వడం అలాగే రాష్ట్రప్రభుత్వం కూడా ఆనవాయితీగా శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఇంద్ర కీలాద్రి అమ్మవారికి అలాగే భద్రాద్రి రామయ్యకు పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుంది ఇదే విధంగా ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి కూడా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పించడం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి లోకేష్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపాయి.

# రసాభాసగా పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

## – కౌన్సిలర్ల అభిప్రాయాలు తెలుసుకోకుండా బడ్జెట్ ప్రవేశపెట్టడంపై అధికారులతో కౌన్సిలర్ల వాగ్వివాదం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, కమిషనర్ ప్రహల్లాద ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. బుధవారం ఈ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కాస్త రసాభాసగా మారింది. 2025-26 సంవత్సరానికి బడ్జెట్ ను మున్సిపల్ అధికారులు ప్రవేశపెట్టడంతో వాగ్వివాదం మొదలైంది. అసలు కౌన్సిలర్లను అడగకుండా ఎలా బడ్జెట్ ప్రవేశపెడతారు అంటూ టిడిపి వైసిపి కౌన్సిలర్లు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. పుట్టపర్తి పట్టణంలో అన్ని వార్డులలోను త్రాగునీరు వీధిలైట్లు డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని రోడ్లు అద్వాన్నంగా ఉన్న పట్టించుకోవడం లేదంటూ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను నివాసముంటున్న కాలనీలోనే సమస్యలు పరిష్కరించినప్పుడు వైస్ చైర్మన్ గా నేనెందుకు ఉండాలంటూ ఒకటో వార్డు కౌన్సిలర్ తిప్పన్న మండిపడ్డారు. నిధులు ఉన్నప్పటికీ ఏడవ వార్డులో అభివృద్ధి చేయకపోవడం ఏంటని అవార్డు కౌన్సిలర్ సాయి గీత ప్రశ్నించారు. మా వార్డులలో సమస్యలు పరిష్కరించనప్పుడు మేము కౌన్సిలర్లు గా ఉండి ప్రయోజనం ఏంటని మూకుమ్మడిగా టిడిపి వైసిపి కౌన్సిలర్లు నిలదీయడంతో గందరగోళం నెలకొంది. ప్రజలు మా పై నమ్మకం




ఉంచి కౌన్సిలర్లుగా గెలిపించారని పనులు చేయకుండా ఎన్నికలకు వెళితే మమ్మల్ని కాలనీలో కూడా రానివ్వరంటూ అసహనం వ్యక్తం చేశారు. అసలు మమ్మల్ని కౌన్సిలర్లుగా గుర్తిస్తున్నారా లేదా గుర్తిస్తే గణతంత్ర దినోత్సవ వేడుకలకు మమ్మల్ని ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. ఉక్కిరిబిక్కిరైనా మున్సిపల్ అధికారులు చివరకు తేరుకుని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యల పరిష్కరించి వార్డుల్లో మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో కౌన్సిలర్లు శాంతించారు.

# పాఠశాలలో పురాణ ఇతిహాసాలను బోధించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**పుట్లూరు,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రామాయణం, మహాభారతం, భగవద్గీత పురాణ ఇతిహాసాలను బోధించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో రోజులో ఒక పిరియడ్ ప్రకారం రామాయణం, మహాభారతం, భగవద్గీత పురాణ ఇతిహాసాలను బోధించాలని ఈ బోధనలతో విద్యార్థులలో మన సంస్కృతి, సాంప్రదాయాలు , ఆచార వ్యవహారాలు, ధర్మం ,అధర్మం ఇవన్నీ తెలిసి చిన్నప్పటి నుంచి హిందూ ధర్మాన్ని పాటిస్తారని తెలియజేశారు. విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వరకు తీసుకుని పోవాల్సిందిగా ఎమ్మెల్యే కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కమ్మరి కాశీ విశ్వనాథ్, అయ్యప్ప, పుట్లూరు మండల అధ్యక్షుడు గుర్జరీ సుబ్బరాయుడు, రామిరెడ్డి, నరసిం హారెడ్డి, ఎస్సీ మోర్చా మాజీ మండల అధ్యక్షుడు రామ్మోహన్ పాల్గొన్నారు.



# కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి..

## – ఎస్సై మల్లికార్జున రెడ్డి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఇటీవల మండలంలో చైన్ స్నాచింగ్ చోరీలు జరుగుతున్నాయని మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ మీ పరిధిలోకి కొత్త వ్యక్తులు సంచరిస్తుం టే, అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు. ముఖ్యంగా దుకాణాలలో ఒంటరిగా ఉన్న మహిళలు, పొలాల వద్ద ఒంటరిగా సంచరించే మహిళలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అలాగే గ్రామాల చివర ఇల్లు ఉండేవారు, దుకాణాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. ఊరికి దూరంగా షాపులు నిర్వహించేవారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నోటీసు సైతం ఇస్తామన్నారు. చోరీల నియంత్రణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రజల సైతం సహకారం అందించాలని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెండింగ్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి : ఎస్పీ

## – గ్రామాలకు వెళ్ళండి.. పల్లెనిద్రలు చేపట్టండి – ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌పై దృష్టి కేంద్రీకరించాలి

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో పెండింగ్ కేసులలో దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు గ్రామాలకు వెళ్లి పల్లెనిద్రలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపిఎస్ సూచించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐ లతో జిల్లాలోని ముఖ్యమైన కేసులు గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో, మర్డర్, చోరీల గురించి జిల్లా ఎస్పీ నెల వారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమైన గ్రేవ్, నాన్ గ్రేవ్ ఎస్సీ, ఎస్టీ, పోక్సో, మర్డర్ కేసు పై ప్రత్యేక దృష్టి పెట్టి 60రోజుల లోపు పూర్తిస్థాయిలో దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో దాఖలు చేయాలని సూచించారు. ఇప్పటికే ముద్దాయిలు అరెస్ట్ అయిన కేసులలో త్వరిత గతిన ఛార్జ్ షీట్ దాఖలు చేసి, భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదలపై విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు వాహనాలు తనిఖీలు చేపట్టాలని బోర్డర్ చెక్ పోస్ట్ లలో బయట నుండి ఎటువంటి




వాహనాలు వస్తున్నాయి, పాఠశాలను సందర్శించి విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఉన్న యుఐ కేసుల గురించి ఆరా తీసి, లాంగ్ పెండింగ్ దర్యాప్తు లో ఉన్న కేసుల లో ధర్యాప్తును చేస్తూ తొందరగా పూర్తి చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో అప్రమత్తంగా తిరుగుతూ పాత నేరస్థులను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు విజిబుల్ పోలీసింగు నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలు, కట్టడి చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డి సి ఆర్ బి సి ఐ శ్రీనివాసులు, సైబర్ సెల్ సీఐ తిమ్మారెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఐటి కోర్ ఇన్చార్జ్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఎస్బి కానిస్టేబుల్ ఇసుక మాఫియాతో చెట్టపట్టాల్..

## – వైఎస్ఆర్సీపి వాసన పోని అతని వైఖరి – పెద్దవడుగూరు మండలంలో విధులు
## – తన సామాజికవర్గం వారితో ఇసుక తరలింపునకు చొరవ – నెల మామూళ్లతో అక్రమ దందా
## – సీక్రెట్ విషయాలను వైఎస్ఆర్సీపీ నేతలకు చేరుస్తున్న ఘనుడు

**అనంతపురం మేజర్ న్యూస్ :** తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఓ ఎస్ బి కానిస్టేబుల్ అక్రమ ఇసుక దందాతో తన కార్య కళాపాలను కొనసాగిస్తున్నాడు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి అండదండలతో గత ఏడేళ్లుగా పెద్దవడుగూరులో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణా తో పాటుగా, ప్రధానంగా పెద్దవడుగూరు మండలానికి ఆదాయ వనరుగా ఉన్న సుద్ద గనుల వద్ద తన అక్రమ వ్యాపారానికి తెర లేపాడు. ఇందులో భాగంగా కొండూరు చిత్రచేడు గ్రామాల వద్ద అక్రమంగా ఇసుక తరలించేందుకు తన సామాజిక వర్గానికి చెందిన వారితో యదేచ్ఛగా తరలించే దిశగా చొరవ చూపాడు. వారితో నెల మామూలు లను వసూలు చేస్తూ అతని వ్యాపారం మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగుతోంది. అదేవిధంగా కొండపల్లి వద్ద ఉన్న సుద్ద ఫ్యాక్టరీలలో తరలిస్తున్న టిప్పర్ వాహనదారులతో వాటిని అడ్డుకొని అక్రమంగా ఆదాయ వనరుగా మార్చుకున్నాడు. ఉదయం పూట ఇసుక ట్రాక్టర్లను అదేవిధంగా సుద్ద తరలించే టిప్పర్లతో వాటిని అడ్డుకోవడం వారి ద్వారా డబ్బులను అక్రమంగా వసూలు చేస్తున్నాడు. ఈ అంశంపై గత కొన్ని నెలల



నుంచి అతనిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం తమ సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే ఇసుకను తరలించుకునేందుకు మొత్తం వ్యవహారా న్ని అదనుగా మార్చాడు. అదే విధంగా వారి నుంచి తన ఆదాయాన్ని ప్రతినెలా పెంచుకుంటూ లక్షలకు పడగలెత్తాడు. పెద్దవడుగూరు మండలంలో ఎవరిని కదిలించిన ఇతని అవినీతి బాగోతంపై కథలు కథలుగా చెప్పడం ఆనవాయితీగా మారిపోయింది. ఉదయం వ్యవహారం నడపడం రాత్రి సమయాలలో వైఎస్ఆర్సిపి నేతలతో చటాపటాలు వేసుకొని యదేచ్ఛగా తిరుగుతున్నాడు. అధికారం మారిన తన లోపల ఉన్న వ్యవహారాన్ని మాత్రం బహిర్గతం చేయలేక పెద్దవడుగూరు మండలంలో తన కనుసన్నలలో మొత్తం వ్యవహారాన్ని నడుపుతున్నా డు. అధికారం మారిన వైఎస్ఆర్సిపి వాసన ఇంకా పోలేదు. అదే విధంగా మండల వ్యాప్తంగా జరుగుతున్న అనేక అంశాల గురించి వైఎస్ఆర్సిపి వారికి మొత్తం సమాచారాన్ని అందిస్తున్నాడని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. అతని అవినీతి అక్రమాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు.

రెండు రోజుల క్రితం హైదరాబాదులో అరెస్టు చేసిన సూర్యనారాయణ రెడ్డిని పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ కు తరలించగా విషయాన్ని వైఎస్ఆర్సిపి నేతలకు చేరవేసి వారిని పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలపాలని సమాచారాన్ని చేరవేశాడు. అతనిని అరెస్టు చేసిన విషయానికి సంబంధించిన ఫోటోలను సైతం వాట్సాప్ ద్వారా వారికి చేరవేసి ఎప్పటికప్పుడు అత్యంత పకడ్బందీగా ఎలాంటి సమాచారం అందించకుండా వ్యవహరించేయాల్సిన అంశంలో వైయస్ఆర్సీపీ నేతలకు పూర్తి సమాచారాన్ని అందించి వారికి తలలో నాలుకలాగా మారాడు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టి అతనిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అతనిని ఎస్బి విధుల నుంచి తొలగించాలని కోరుతున్నారు.



# నాణ్యతతో ప్యాచ్ వర్క్‌లను చేపట్టండి

## – నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలో చేపడుతున్న ప్యాచ్ వర్క్ లను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం అధికారులను ఆదేశించారు. నగరంలోని 31వ డివిజన్ నుండి 40వ డివిజన్ వరకు జరుగుతున్న ప్యాచ్ వర్క్ లను మేయర్ మహమ్మద్ వసీం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో ప్యాచ్ వర్క్ లను చేపట్టాలని సూచించారు. ఇప్పటికే టెండర్ పక్రియ పూర్తి అయిన పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా అవసరమైన ప్రాంతాల్లో కూడా అంచనాలను తయారు చేసి టెండర్లు పిలవాలని సూచించారు. మేయర్ వెంట కార్పొరేటర్ కమల్ భూషణ్, డిఈ నరసింహులు, వైసీపీ నాయకులు కోనా రాజా రెడ్డి, కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి జియో టాగింగ్ సర్వే చేపట్టిన సచివాలయ సిబ్బంది

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలంలోని మోరంపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన హౌస్ హోల్డ్ జియో టాగింగ్ సర్వేను చిలమత్తూరు మండల అభివృద్ధి అధికారి రమణమూర్తి ఆదేశాల మేరకు కోడూరు పంచాయతీ పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ మరియు మోరంపల్లి గ్రామంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సాకే నరేంద్ర ఇంజనీరింగ్ అసిస్టెంట్ కె.రాజేశ్వరి ప్రతి ఇంటింటికి వెళ్ళి సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మురళి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





# వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు పరిసర ప్రాంతాల్లో పట్టణ పోలీసులు బుధవారం వాహనాలను తనిఖీలు చేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను, ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. అనుమానం వచ్చిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై గౌస్ మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది పాల్గొన్నారు

# కురుబ మహిళపై దాడి అమానుషం..

**-ఖండించిన జిల్లా కురుబ సంఘ నాయకులు**
**-దాడికి పాల్పడిన ఉప్పర పెద్ద పకీరప్పను అరెస్టు చేయాలి.**
**-ఘటనపై డి.ఎస్.పి కి ఫిర్యాదు చేసిన కురుబ సంఘ నాయకులు.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలంలోని ముచ్చురామీ గ్రామం నందు కురుబ కులానికి చెందిన శివగామి లక్ష్మిదేవీ పై జరిగిన దాడి సంఘటన స్త్రీ జాతిని అవమానపరిచినట్టని కురుబ సంఘ నాయకులు తెలియజేశారు. గాయపడిన లక్ష్మీదేవిని ఆసుపత్రికి వెళ్లే పరామర్శంచడం జరిగింది. అలాగే ఈ దాడికి పాల్పడిన వ్యక్తి ఉప్పర పెద్దపక్కిరప్పను అరెస్టు చేయాలని ధర్మవరం డి.ఎస్.పి ని కలవడం జరిగింది. దీనిపైన డి.ఎస్.పి స్పందిస్తూ సాధ్యమైనంత త్వరగా నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే గ్రామంలో అతను చేసే దౌర్జన్యాలు కూడా డి.ఎస్.పి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వాటిపైన కూడా విచారణ చేసి తగు చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణంరెడ్డి పల్లి కాటమయ్య , రాప్తాడు కురుబ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బిల్లే నరేంద్ర, శ్రీ సత్య సాయి జిల్లా కురుబ సంఘం యూత్ అధ్యక్షుడు పామల రాజశేఖర్, తుంపిరి రాగే పరుశురాం, రామగిరి మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు , బిల్లే గంగాధర్, కురుబ పవన్ కుమార్, రాష్ట్ర కురుబ సంఘం సలహాదారులు వసికేరి శివ, వెంకటాపురం గిరిక మురళి, బిల్లే రామకృష్ణ, ప్రవీణ్, గడేకల్ వెంకటేష. తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు వద్దు.. బాలికలకు చదువులే ముద్దు

**సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాలతో బాలికలు ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటారని, బాల్య వివాహాలు వద్దు బాలికలకు చదువులే ముద్దు అని సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ తెలిపారు. బుధవారం మండలంలో ని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వ్యాసాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ విద్యార్థినులకు బాలవివాహాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిహెచ్ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయని సూచించారు. దీంతో పిల్లల చదువులు పాడవుతాయని, భవిష్యత్తు అంధకారంగా మారుతుందని హెచ్చరించారు. టీనేజ్ గర్భధారణ జరిగి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, అంతేకాకుండా పుట్టబోయే పిల్లలపై ప్రభావం చూపుతాయని తెలిపారు. మృత శిశువులు జన్మించడం, తక్కువ బరువుతో పుట్టడం ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటారని దిశా నిర్దేశం చేశారు. బాల్య వివాహాలు కట్టడి చేయడానికి ఆడపిల్లలు 1098 హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాల్య వివాహాలు చేసినా, వాటిని ప్రోత్సహించినా తల్లిదండ్రులతో పాటు మిగతావారికి చట్టం ప్రకారం శిక్ష తప్పదన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, భ్రూణ హత్యలకు పాల్పడితే అలాంటి వారికి జరిమానాతో పాటు శిక్ష తప్పదని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులో మీదనే దృష్టి పెట్టి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. గ్రామంలో బాలవివాహాల నియంత్రణ, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం సలీమా బేగం, ఆశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జయహో.. ఇస్రో

**జిఎస్ఎల్వి-ఎఫ్ 15 (100వ ప్రయోగం) విజయవంతంపై హర్షం వ్యక్తం చేసిన సన్ రైజర్స్ పాఠశాల విద్యార్థులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** భారత అంతరిక్ష సంస్థ ఇస్రో జి ఎస్ ఎల్ వి -ఎఫ్ 15 సాటిలైట్ (100వ ప్రయోగం )ను బుధవారం శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి దిగ్విజయంగా నింగిలో కి పంపడం పై స్థానిక సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం, జయహో... ఇస్రో అంటూ విద్యార్థులు ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. సన్ రైజర్స్ పాఠశాలలో కరెస్పాండంట్ మారెన్న, జిల్లా ఉత్తమ విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు ఆధ్వర్యంలో ఇస్రో సంస్థ జిఎస్ఎల్వి -ఎఫ్ 15 శాటిలైట్ ను బుధవారం ఉదయం 6 గంటల 23 నిమిషాలకు నింగిలోకి పంపిన దృశ్యాలను ఐఎఫ్బి ప్యానల్ లో విద్యార్థులు వీక్షించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ 100వ సాటిలైట్ జిఎస్ఎల్వి -ఎఫ్ 15 అంతరిక్ష నౌకను 3600 కిలోమీటర్ల దూరంలోని కక్షలోకి దిగ్విజయంగా పంపిన ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్, ఇతర శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించాలన్నారు. ఈ సాటిలైట్ ద్వారా నావిక, ఆర్మీ, విపత్తులు, సాంకేతిక సిగ్నల్స్ తదితర సేవలను జిఎస్ఎల్వి -ఎఫ్ 15 అందిస్తుందని విద్యార్థులకు తెలిపారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నడానికి ఇది నిదర్శనమన్నారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుపొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అంతరిక్ష యానంలో దేశానికి చేసిన సేవలను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు జై భారత్ మాతాకీ జై... జయహో ఇస్రో అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మారెన్న, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, డైరెక్టర్లు నాగభూషణం, తిప్పేస్వామి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఆశా వర్కర్ పై వైసీపీ వర్గీయుడి దాడి

**-పరామర్శించిన టిడిపి బిజెపి నాయకులు**





**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలంలోని ముచ్చురామి గ్రామానికి చెందిన ఆశా వర్కర్ లక్ష్మీదేవి పై నాయకుల దాడిపట్ల టిడిపి బిజెపి నాయకులు వేరువేరుగా తీవ్రంగా ఖండించారు. రెండు రోజుల క్రితం లక్ష్మీదేవి ప దాడి చేయగా తీవ్ర గాయాలు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి బిజెపి నాయకులు వేరువేరుగా కలిసి బాధితురాలని పరామర్శించారు. నియోజకవర్గ బీజేపి ఇంచార్జ్ హరీష్ బాబు రాజారెడ్డి, టిడిపి నాయకులు మహేష్ చౌదరి మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, భీమినేని విజయసారథి చౌదరి, ముచ్చురామి కృష్ణ తదితరులు ధర్మవరం దేవి నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న బాధిత మహిళను పరామర్శించారు.ఈ సందర్భంగా హరీష్ బాబు, మాట్లాడుతూబాధితురాలికి అత్యుత్తమ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ సిబ్బందికి సూచించారు.పోలీస్ అధికారులతో మాట్లాడి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎవరు నేరం చేసిన వదలకూడదు అని చెప్పారు.బాధితురాలి కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీపడదని హరీష్ బాబు గ పునరుద్ఘాటించారు. మహేష్ చౌదరి మాట్లాడుతూ వైసిపి నాయకులు ఇంకా అధికార వ్యామోహంలో ఉన్నారనే భ్రమలో ఉన్నారన్నారు. దాడి చేసిన వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితురాలికి అన్ని విధాల అండదండలు ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు.

# మార్కండేయ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని మార్కెండేయ స్వామి ఆలయం లో మార్గశిర మాసం బుధవారం సాయంత్రం మహాలక్ష్మీ అమ్మవారికి అమావాస్య పూజలు అర్చకులు నిర్వహించారు. ముందుగా మార్కెండేయ స్వామికి కార్యసిద్ధి వినాయక స్వామికి శ్రీచక్ర సమేత మహాలక్ష్మీ అమ్మ వారికి, శ్రీకాశీ విశ్వేశ్వర స్వామికి,శ్రీ అభయ ఆంజనే యస్వామి వారికి భద్రావతి భావన బుషల వారికి ప్రత్యేకం పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ గీతావాణి,పద్మశాలియ బహుత్తమ సంఘం అద్యక్షులు పుత్తారుద్రయ్య, ఉ పాధ్యక్షులు జింకానాగభూషణం. ప్రదానకార్యదర్శి మెడికల బాలకుల్లాయప్ప,కమిటీసభ్యులు వడకల భాస్కర్, పోలంకి వెంకటరామయ్య, జాన పాటి మోహన్, బుధారపు శీన, పోలంకి లక్ష్మీనారాయణ, పెద్దరెడ్డప్ప, ఊట్ల నర్చే ద్ర. లక్ష్మీనారాయణ, గంగాధర్, గోవిందు. పురుషోత్తం, కులబాంధవులు పాల్గొన్నారు

# జై కిసాన్ నాగమల్లి ఓబులేసుకు సన్మానం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ చేత అనంత అవార్డు స్వీకరించిన జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసుకు బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మమత మాట్లాడుతూ నాగమల్లి ఓబులేసు చేస్తున్న సామాజిక సేవల ఎంతో అభినందచవలసిన విషయం రైతు లకు సంబంధించిన అనేక విషయాలు తెలుసుకుని వారికి సహాయం చేస్తున్న వ్యక్తి అని, వారికి భవిష్యత్తు లో ఇంకా మరెన్నో రాష్ట్ర, జాతీయ అవార్డు లు వరించాలని తెలిపారు. అలాగే సీనియర్ అధ్యాపకులు ప్రసాద్ రెడ్డి, నాగమల్లి, ఓబులేసుకు అవార్డు రావడం ఉరవకొండ ప్రాంతానికి వచ్చినట్లు అని అతను మన కళాశాల పూర్వ వృత్తి విద్యార్థి కావడం చాలా సంతోషం అని, అతను చేస్తున్న సేవలు మరింత విస్తృతంగా విస్తరించాలని దేవుడు ఆయురారోగ్యాలు ఇచ్చి ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎన్ఎన్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఖాదర్ ప్రతి సంవత్సరం రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించడం, ఎక్కడ లేదని మన నాగమల్లి ఓబులేసు కే ఇది సాధ్యం అని, ఉరవకొండ ప్రాంతంలో ఎక్కడైనా వారు నాటిన చెట్లు కనిపిస్తాయి అని తెలిపి అవార్డు స్వీకరించిన సందర్భంగా అధ్యాపకులందరూ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికులను వేధిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల చర్యలను వ్యతిరేకించండి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మున్సిపాలిటీలోని ఎస్ఎస్ ట్యాంకు దగ్గర తీసిపారేసిన స్క్రాప్ వస్తువులు కనబడడం లేదని, గత వారం రోజులుగా ఎస్ఎస్ ట్యాంక్ నందు పనిచేస్తున్న 15మంది కార్మికులను మున్సిపల్ ఇంజనీర్ ఏఈ హరికృష్ణ తీవ్ర మానసికంగా వేధించడం జరుగుతున్నది. ఉదయం నుంచి సాయంకాలం వరకు ఆఫీస్ దగ్గరే కార్మికులను ఉంచుకొని స్క్రాప్ వస్తువులను ఎవరు ఎత్తుకెళ్లినారో మీరే ముందుకొచ్చి చెప్పాలని లేకపోతే కార్మికులను పనిలో నుండి తొలగిస్తామని బెదిరించిచూ భయపెట్టడం జరుగుతున్నది. కార్మికులు ఏ వస్తువులను తీసుకెళ్లలేదని చెబుతున్న వినిపించకుండా ఏఈ హరికృష్ణ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడాన్ని ఐఎఫ్టియు యూనియన్ ఏఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని వారితో కలిసి మాట్లాడడం జరిగినది. ఎస్ఎస్ ట్యాంకు దగ్గర పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుడు మస్తాన్, ఏఈ హరికృష్ణ ఇద్దరు కలిసి ట్యాంకు దగ్గర ఉన్న చెట్లను నరికించి వేలాది రూపాయలు సొమ్ము చేసుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తున్న కార్మికులను స్క్రాప్ కనపడడం లేదని పేరుతో కార్మికులను వేధించడం జరుగుతున్నదని మా పరిశీలనలో తేలడం జరిగినది . వీరిద్దరూ కుమ్మక్కై ప్రశ్నిస్తున్న కార్మికులను రకరకాలుగా కార్మికులను వేధించడం జరుగుతున్నది. మస్తాన్ అనే కార్మికుడే స్క్రాప్ వస్తువులన్నీ ట్రాక్టర్లలో తీసుకువెళ్లి భాగ్యనగర్ వాటర్ ట్యాంక్ కాంపౌండ్ లో భద్రపరిచే వాళ్ళని తెలుపుతున్నారు. ఏ కార్మికుడైన తప్పు చేసి ఉంటే వారి మీద చర్యలు తీసుకోవచ్చునని అంతేగాని ఏ తప్పు చేయని మమ్మల్ని అందరినీ ప్రతిరోజు హింసించడం కరెక్ట్ కాదని తెలుపుతున్నారు. కార్మికులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా ఏఈ హరికృష్ణ తన అనాలోచిత నిర్ణయాలను మానుకొని బాధ్యతాయుతమైన ఏఈగా వ్యవహరించాలని ఏ కార్మికుడైన తప్పు చేసి ఉంటే చర్యలు తీసుకుంటే ఎవరికి అభ్యంతరం లేదు. 15మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుచున్నాము, కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా కార్మికుల ను వేధిస్తే ఏఈ హరికృష్ణ చర్యల మీద కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలుపుతున్నాము. కార్మికులు కలిసిన వారిలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు జిలాన్, నారాయణ, విశ్వనాథ్ , భాషా తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలోకి పట్టణ వైకాపా విభాగం నుంచి భారీగా చేరికలు

### పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెదేపా తీర్థం పుచ్చుకున్న వైకాపా పట్టణ మైనార్టీ విభాగం నాయకులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, దీంతోపాటు పట్టణ మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర మంత్రి కేశవ్ ఇస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితులై పసుపు కండువాతో తెదేపా తీర్థం పుచ్చుకున్నట్లు వైకాపా మండల కో ఆప్షన్ సభ్యులు పామిడి సలీం, జి ఎం ఎస్ జాకీర్, పామిడి నిజాం, హెూతూర్ భాష తెలిపారు. బుధవారం అనంతపురంలోని మంత్రి పయ్యావుల కేశవ్ స్వగృహంలో ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైకాపా పట్టణ మైనార్టీ విభాగానికి చెందిన పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు వారికి పసుపు కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. మైనార్టీ నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపాలనలో నియోజకవర్గ బాధ్యులు పట్టణంలో తీవ్రమైన తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులు చేసిన పాపాన పోలేదని విమర్శించారు. మైనార్టీలను ఆదుకోవడంలో నియోజకవర్గ వైకాపా స్థానిక ప్రజా ప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు వాపోయారు. పయ్యావుల సోదరులు మైనార్టీల పట్ల ప్రత్యేకమైన ఆదరణ చూపుతున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ప్రణాళిక బద్ధమైన చర్యలు చేపడుతున్నారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్రమంత్రి పయ్యావుల కేశవ్ చేస్తున్న కృషికి ఆకర్షితులై తెదేపా లోకి చేరినట్లు తెలిపారు. పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ మైనార్టీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ వంతు సహకారం అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హెూతూర్ సద్దాం, యూసఫ్, పామిడి తయ్యబ్, ముల్లా యూనస్, పామిడి నూర్, మద్దికేర అన్వర్ భాష తదితరులు తెదేపా లో చేరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, మైనార్టీ నాయకులు కలందర్, జండా రహమతుల్లా, మెకానిక్ రెహమాన్, జియో అనిల్, కళ్యాణదుర్గం ఆసీమ్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడికి రూ.5 లక్షల చెక్కు పంపిణీ

**కనేకల్లు(బొమ్మనహల్), మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి 5లక్షలు రూపాయలు చెక్కును మృతుడు దాదా కలందర్ కుటుంబానికి బుధవారం అందించారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మృతుడి కుటుంబానికి అండగా ఉంటూ ఆయన సపోర్ట్ గా చెక్కును పంపిణీ చేశారు. అని పార్టీ రాయదుర్గం ఇన్చార్జి మంజునాథ్ గౌడ తెలియజేశారు. చెక్కు పంపిణీ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జి వాసగిరి మణికంఠ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బొమ్మనహాళ్ మండలం నేమ్కల్ గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు దాదా ఖలందర్ ప్రమాదవశాత్తు మరణించారు. దాదా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తామని చెప్పి పార్టీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ మంజునాథ్ గౌడ మాట్లాడుతూ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని వారికి ఏ సమస్య ఉన్న స్థానిక జనసేన పార్టీ నాయకులు దృష్టికి తీసుకొనివెళ్ళమని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంజిత్, వంశీ, సికిందర్, శివరాం, శివాజీ, రవి, ఖాదర్, ఆనంద్, నాన్న మూర్తి, మల్లి, సురేష్, ప్రసాద్, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.




## అత్తెసరు హాజరుతో సర్వసభ్య సమావేశం

### ప్రజా ప్రతినిధులకు తక్కువ, అధికారులు ఎక్కువ అన్న రీతిలో ముగిసిన సమావేశం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధుల హాజరు తక్కువ, వివిధ శాఖల అధికారులు హాజరు ఎక్కువ అన్న రీతిలో, అత్తెసరు సభ్యుల హాజరుతో తూతూ మంత్రంగా మమా అనిపించారు. బుధవారం ఉరవకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు వెలిగొండ నరసింహులు అధ్యక్షతన జరిగింది. తొలుత కోరంకు అవసరమైన సభ్యులు లేకపోవడంతో గంటకు పైగా సాధారణ సమావేశం ఆలస్యంగా నిర్వహించారు. సాధారణ సమావేశంలో ఎంపీటీసీల తో పాటు సర్పంచుల సైతం గైర్వాజాలయ్యారు. ఎట్టకేలకు అధ్యక్షులు వెలిగొండ నరసింహులు అధికారులు తమ ప్రగతి నివేదిక వెల్లడించాలని ఆదేశించారు. దీంతో అధికారులు తమ శాఖల అభివృద్ధి పురోగతిపై వివరాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీటీసీ వన్నూరు సాబ్ తాగునీటి ఇబ్బందులు, పైప్ లీకేజీలపై చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ జె ఈ ఐజయ్య దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. పలు శాఖల అధికారులు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి పనులతో మండలంలోని పలు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, తాసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఉప తాసిల్దార్ బోగన్న గౌడ్, మండల పరిషత్ పరిపాలన అధికారి శంకర్, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.



## తట్రకల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గో పూజ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని తట్రకల్ గ్రామంలో బుధవారం అమావాస్య సందర్భంగా ఉదయం స్వామి వారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజ, ఆకు పూజ, తులసి పూజ, గీతా పారాయణం, గోమాత పూజలు తట్రకల్ గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఉరవకొండ గవి మఠం ఉత్తరాధికారి శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి, లత్తవరం ఉమామహేశ్వర మఠం పీఠాధిపతి ప్రణవానంద గిరి స్వామి, ప్రణవానందగిరి స్వామి శిష్యుడు మహేష్ స్వామి, కమలపాడు నిత్యానంద స్వామి, కొక్కరచేడు మాతాజీ హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో ఉంచి డప్పు వాయిద్యాల మధ్య గ్రామ పురీదుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆదినారాయణ, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. ఒకరికి గాయాలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రజాపురం గ్రామ శివారులో 65వ జాతీయ రహదారి పచ మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పవన్ కళ్యాణ్( 28) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చందగా కడియాల పవన్ యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని టి కొత్తపల్లి గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ తమ నూతనంగా నిర్మించిన గృహం ప్రారంభంకు సమీప బందువులను అహ్వానించేందుకు తమ స్నేహితుడు కడియాల పవన్ తోడు పిలుసుకోని గుంతకల్లు నుండి గుత్తి కి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా వేనుక నుంచి వేగంగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో పవన్ కళ్యాణ్ అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తేలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం పరిశీలించి ప్రమాదాన్ని గుర్తించారు. అనంతరం మృతి చెందిన యువకున్ని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో చేరాలంటే బర్త్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు తప్పనిసరి : సీడీపీఓ భారతి



**నార్పల, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలలో చేరే పిల్లలకు తప్పనిసరిగా బర్త్ సర్టిఫికెట్, ఆధార్ తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఐసిడిఎస్ నార్పల ప్రాజెక్టు సీడీపీఓ ఎం.భారతి తెలియజేశారు. నార్పల మండలం బొందలవాడలో సెక్టర్ మీటింగ్ సమావేశానికి సీడీపీఓ భారతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-5 వయసులోపు పిల్లలకు బరువు ఎత్తు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. వారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి జాబితా తయారు చేయాల న్నారు. పిల్లలకు ఆధార్ కార్డు ఉండి తీరాలని సర్టిఫికెట్ చేయించుకునేలా వారి తల్లిదండ్రులకు అవగహణ కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో సీడీపీఓ భారతి, సూపర్ వైజర్ మాధుమాలిని, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ లావణ్య, అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌ను అవమానించింది కాంగ్రెస్సే

## – 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని, అంబేద్కర్‌ను ఎన్నో సార్లు అవమానించింది కాంగ్రెస్ పార్టీనేనని 20 సూత్రాల కమిటి చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన బిజెపి జిల్లా కార్యాలయంలో సంవిధాన్ గౌరవ దివాస్ హాల్ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్, మాజీ జిల్లా అధ్యక్షులు సంధి శ్రీనివాసులు, కాపు రామచంద్రారెడ్డి ,అంకాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సంధ్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని,అంబేద్కర్‌ను ఎన్నో సార్లు అవమానించారన్నారు. సాక్షాత్తు అంబేద్కర్ ఎన్నికల్లో నిలబడితే ఆ నాడు అతి ఘోరాది గోరంగా అవమానపరిచి ఓటమి పాలు చేశారని గుర్తు చేశారు.నేడు కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పుస్తకాన్ని చేతులో పెట్టుకొని అంబేద్కర్ మీద కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అబద్దాల కూటల్లోకి ప్రజలు పడుకోకుండా బిజెపి కార్యకర్తలు అంబేద్కర్ గురించి ప్రజలకు తెలియజేయాలని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న పథకాలు , నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఓలేటి రత్నమయ్య ,దుదుకుంట వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, బిజెపి నాయకులు నాగేంద్ర, ఇలియాజ్, మంజుల వెంకటేష్, ఆనంతకుమారి,దామోదర్, నాగరాజు మండల అధ్యక్షులు అంజి నాయిక్, రాజేష్, చిరంజీవి, పవన్ దర్శన్, అయ్యన్న, మల్లిక, మల్లీశ్వరి, జయలక్ష్మి తదితరాలు పాల్గొన్నారు.

# అనంతరత్న అవార్డు అందుకున్న నెరమెట్ల ఎల్లన్నకు సన్మానం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థి దశ నుంచి నాయకుడిగా,దళిత ,గిరిజనుల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ ఒకవైపు చైతన్యం చేస్తూ ,మరోవైపు హక్కుల కోసం నిరంతరము అలుపు ఎరగని పోరాటం చేస్తున్న దళిత ఉద్యమ నేత ఎన్ ఎల్లన్న ఈనెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి.వినోద్‌కుమర్ నుంచి అనంత రత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎల్లన్నకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. రామచంద్ర మాట్లాడుతూ నెరవేట్లు ఎల్లన్న దళిత బడుగు బలహీన వర్గాల పట్ల సమస్యల పట్ల అంకితభావంతో పని చేస్తూ ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడికి పోయి న్యాయం చేయడానికి తన శ్యాయ శక్తులా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దళిత బడుగు బలహీన వర్గాల నాయకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 6న హైదరాబాద్‌లో లక్ష డప్పులు

## – వేల గొంతులు కార్యక్రమానికి తరలిరండి

## – ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీఆర్ దాస్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత,మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన ఫిబ్రవరి 6న హైదరాబాద్‌లో " హలో మాదిగ, మాదిగ ఉపకులాలు లక్షల డప్పులు – వేల గొంతులు, భారీ సాంస్కృతిక ఆయుధ ప్రదర్శనకు ప్రతి జిల్లా నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి , అనుబంధ విభాగాల కమిటీ నాయకులు, కార్యకర్తలు, మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి, సిండికేట్ నగర్, ధర్మబిక్షం కాలనీల్లో డప్పు కొడుతూ ఛలో హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

- ఎనిమిది నెలలు గడుస్తున్నా తల్లివందనం, ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకుండా మోసం
- ఫీజులు కట్టకపోతే పరీక్షలు రాయనివ్వమని కళాశాల యాజమాన్యాల వేధింపులు
- మానసిక ఒత్తిడిలో విద్యార్థులు, తల్లితండ్రులు – విద్యార్థులకు తోడుగా ఫిబ్రవరి 5న అనంతలో వైసీపీ భారీ ర్యాలీ
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంత మంది విద్యార్థులకు తల్లి వందనం కింద ఏడాదికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కావాస్తున్నా విద్యార్థులకు ఏ ఒక్క పథకం అమలు చేయకుండా వారి చదువులు, జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులకు తోడుగా, ధైర్యాన్ని నింపేందుకు,ప్రభుత్వానికి హెచ్చరికగా ఫిబ్రవరి 5వ తేదీన అనంతపురంలో 'ఫీజుపోరు' చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ పేదరికం అనేది ఉన్నత చదువులకు అడ్డంకి కాకూడదన్న ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం వల్ల ఎంతో మంది పేదలు ఇంజనీరింగ్, మెడిసిన్ అభ్యసించి జీవితంలో స్థిరపడ్డారని తెలిపారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు అమ్మ ఒడి పథకం అమలు చేశారన్నారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారి కోసం విద్యాదీవెన, వసతిదీవెన పథకాలు తెచ్చారని చెప్పారు. ఐదేళ్ల జగన్ పాలనలో విద్యారంగానికి రూ.73 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 2019లో వైఎస్ జగన్ సీఎం అయ్యేనాటికి అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రూ.1780 కోట్లు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందన్నారు. ఆ బకాయిలను రాజకీయ కోణంలో చూడకుండా చెల్లించిన ఘనత వైఎస్ జగన్‌దని తెలిపారు. ఏ ప్రభుత్వాలు మారినా కొన్ని పథకాలకు సంబంధించి బకాయిలు ఉంటాయని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గత ఏడాది మార్చిలోనే రూ.708 కోట్లు విడుదల చేశామని, కానీ అదే సమయంలోనే ఎన్నికల కోడ్ రావడంతో చెల్లింపుల ప్రక్రియ నిలినిపోయిందన్నారు. పోలింగ్ తర్వాత కొందరి ఖాతాల్లో జమ అయ్యిందని, అంతలో కూటమి అధికారంలోకి రావడంతో హఠాత్తుగా చెల్లింపులు ఆగిపోయాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతోందని, త్వరలోనే అకడమిక్ ఇయర్ కూడా ముగుస్తుందన్నారు. ఇప్పటికే చాలా చోట్ల ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రూ.700 కోట్లు విడుదల చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. దీని వల్ల కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఫీజు చెల్లిస్తేనే పరీక్షలకు కూర్చొబెడతామని అంటున్నారని... ఇప్పటికే ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల కోసం ఎదురుచూస్తున్న వారు, ఉద్యోగాలకు ఎంపికైన వారు కూడా సర్టిఫికెట్ల కోసం ప్రదక్షిణలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా గ్రీవెన్స్‌లలో విద్యార్థులు వినతిపత్రాలు అందిస్తున్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 11 సీట్లే వచ్చినా బలమైన ప్రతిపక్షంగా ప్రజల తరఫున పోరాటం చేస్తామని తెలిపారు. అధికారం మాత్రమే పరమావధిగా చేసుకుని వెళ్లే పార్టీ వైసీపీ కాదని స్పష్టం చేశారు. ఇప్పటికే రైతు సమస్యలు, విద్యుత్ చార్జీల పెంపుపై



ఆందోళన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.3900 కోట్లు చెల్లించాలని, ఇదే డిమాండ్‌తో ఫిబ్రవరి 5వ తేదీన అనంతపురంలో ఫీజు పోరు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని, ఎవరూ ఆందోళన చెందొద్దని కోరారు.

**సూపర్ సిక్స్ హామీల అమలుకు ఉద్యమిస్తాం**

సూపర్ సిక్స్ హామీల అమలు కోసం ప్రభుత్వం మెడలు వంచడానికి ఉద్యమిస్తామని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక పింఛన్లు మాత్రమే అందిస్తున్నారని, అందులోనూ కోతలకు సిద్ధమవుతున్నారని మండిపడ్డారు. ఆర్థిక సమస్యలు అంటూ సూపర్ సిక్స్ హామీలను ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చినప్పుడే అప్పటి సీఎం జగన్ ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని తాను ఇస్తున్న పథకాల కంటే ఎక్కువగా చంద్రబాబు సంక్షేమ పథకాలను ఇవ్వలేరని చెప్పారని తెలిపారు. ఆ నాడు జగన్ అప్పులు చేశారని చెబుతూనే సంపద సృష్టించి సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామంటూ చంద్రబాబు అన్నారన్నారు. ఎంతో అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు.. తీరా ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

**– జిల్లాలో క్షిణించిన లా అండర్ అర్డర్**

అనంతపురం జిల్లాలో లా అండర్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. "ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వాళ్లు నియోజకవర్గానికి పోతానంటే పోనీయరు.. ఎవరైనా ఫిర్యాదు చేయడానికి వెళితే రివర్స్ కేసులు పెడతారు.. పోలీస్‌స్టేషన్లలోనే కొడతారు.. మీడియాలో కథనాలు వస్తే రైలు పట్టాలపై పడుకోబెడతామని బహిరంగంగా వార్నింగ్ ఇస్తారు" అంటూ వ్యాఖ్యానించారు. కూటమి అధికారంలోకి వచ్చాక అనంతపురం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితులు ఉన్నాయి. పోలీసు, రెవెన్యూ శాఖలు నిర్వీర్యం అయ్యాయి. కలెక్టర్, ఎస్పీ, డీఐజీలు చేతగాని వాళ్లలా ఏమీ చేయలేని పరిస్థితిలోకి వెళ్లారన్నారు. వైసీపీ నాయకులపైనే కౌంటర్ కేసులు పెడుతున్నారన్నారు. టిడిపి నాయకుల అగడాలను ప్రజాస్వామ్యపద్ధతిలోనే ఎదుర్కోంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, నాగన్న, వైసీపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు రమేష్ గౌడ్, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, సాకే చంద్రశేఖర్, ఎద్దుల అమర్నాథ్‌రెడ్డి, ఓబిరెడ్డి, సైపుల్లా బేగ్, నరసింహులు, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన కేంద్ర బడ్జెట్ కేటాయింపులు జరపాలి

## – ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం డిమాండ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్లో ఎస్సీ ,ఎస్టీల సంక్షేమానికి ప్రస్తుత జనాభా ప్రాతిపదికన రూ.12 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్జీవో హొమ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో గత ఆర్థిక సంవత్సరం మొత్తం బడ్జెట్ రూ.48 లక్షల కోట్లు కాగా అన్యాయంగా రూ.13,500 కోట్లు మాత్రమే కేటాయింపులు జరిపి ఎస్సీ ఎస్టీల సంక్షేమం అసంపూర్ణ దిశగా సాగిందన్నారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నైనా జనాభా



ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సంఘం నాయకులు, ఆర్ట్స్ కాలేజ్ డిగ్రీ లెక్చరర్ సుగప్ప పాల్గొన్నారు.



# మూడు రోజులుగా కమ్ముకున్న చీకట్లు

**- ఇబ్బందులు పడుతున్న నాలుగు గ్రామాల ప్రజలు**

**- నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న విద్యుత్ అధికారులు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం పల్లె పల్లి గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి మల్లాపురం , మెచ్చిరి, పల్లె పల్లి , కల్యం గ్రామాలకు గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా ఆగిపోయింది. సోమవారం ఉదయం 8 గంటల నుండి బుధవారం రాత్రి వరకు కూడా కరెంట్ రాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజల అవస్థలు చెప్పనలవి కాదు. రైతులు తమ పంటలను కాపాడుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సరాఫరా వల్ల అంతరాయం ఏర్పడడం తో కనీసం తాగునీరు సరఫరా కూడా లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గత మూడు రోజుల క్రితం సిబ్బంది అనాలోచిత నిర్ణయం వల్ల బళ్ళారి రోడ్డు విప్రమలై నరసింహ స్వామి ఆలయముఖ ద్వారం వద్ద రైల్వే లైన్ కింది భాగాన ఏర్పాటుచేసిన కేబుల్ కిట్టు పాడైపోవడంతో ఈ ఇబ్బందులు ఏర్పడినట్లు ఏఈ బాలచంద్ర తెలిపారు. దాన్ని మరమ్మత్తు చేయడానికి గత మూడు రోజుల నుంచి విద్యుత్ సిబ్బంది పనిచేస్తున్నా.. విద్యుత్ సరఫరా రావడం లేదు. మారుతున్న కాలానికనుగుణంగా పెరిగిన టెక్నాలజీ ఉపయోగించుకోకుండా , పాత పద్ధతిలోనే పనులు చేపట్టడంతో ఆలస్యం అవుతున్నట్లు రైతులు వాపోతున్నారు. ఇప్పటికే ఎండిపోతున్న పంటలను కాపాడుకోలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ కేబుల్ లైన్ రైల్వే లైన్ కింది భాగాన ఏర్పాటు చేయడంతో తరచూ ఈ సమస్య ఉత్పన్నం అవుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇకముందు ఇలాంటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు , రైతులు కోరుతున్నారు.

# ఉరేసుకుని సీనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య

**- రెడ్డిపల్లి వ్యవసాయ పొలం వద్ద ఘటన**



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న లక్ష్మీపతి రెడ్డి బుక్కరాయసముద్రం మండలంలోని రెడ్డిపల్లి వ్యవసాయ పొలం సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. కుటుంబ సమస్యలతో సతమతమవుతున్న అతను జీవితం పై విరక్తి చెంది వ్యవసాయ పొలంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటన స్థలాన్ని గమనించిన స్థానికులు విషయాన్ని పోలీసులకు అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సబ్సిడి రుణాలకు ఏపీవోబిఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తుల స్వీకరణ

**- నేటి నుంచి ఫిబ్రవరి 07 వరకు ధరఖాస్తుకు అవకాశం**

**- బీసీ, ఈబీసీ, కమ్మ,రెడ్డి, అర్యవైశ్య, బ్రహ్మాణ, కాపు, క్షత్రియుల కార్పొరేషన్ల ద్వారా రుణాలు - బీసీ కార్పొరేషన్ డి.సుబ్రమణ్యం**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధి, జనరిక్ మందుల షాపుల ఏర్పాటుకు సబ్సిడి రుణాల కోసం 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని బీసీ,ఈబీసీ,కమ్మ, రెడ్డి,వైశ్య, బ్రహ్మాణ,కాపు, క్షత్రియ కులాలకు చెందిన నిరుద్యోగ యువతి,యువకులు నేటి నుంచి ఫిబ్రవరి 7లోపు ఏపీవోబిఎంఎంఎస్ వైబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి డి.సుబ్రమణ్యం తెలిపారు. జిల్లాకు పైన ఎనిమిది కార్పొరేషన్లకు మొత్తం స్వయం ఉపాధి యూనిట్లు 2297 మంజూరయ్యాయని, జనరిక్ మందుల షాపుల యూనిట్లు 72 మంజూరయ్యాయని ఈడి తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ,యువతి యువకులు ఈ విషయాన్ని గుర్తించి రుణాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## జిల్లాలోని ప్రతి అన్న క్యాంటీన్‌కు

# ఒక నోడల్ అధికారిని నియమించాలి

**- అన్న క్యాంటీన్ లను ప్రతి రోజూ తనిఖీ చేయాలి - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**

**- నగరంలోని జూనియర్ కళాశాల వద్దనున్న అన్న క్యాంటీన్ ని, బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ని, భోజనం తయారి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**అనంతపురము మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రతి అన్న క్యాంటీన్ కు ఒక నోడల్ అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం అనంతపురం పట్టణంలోని జూనియర్ కళాశాల వద్దనున్న అన్న క్యాంటీన్ ని, బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ లో స్వయంగా కౌంటర్ దగ్గరికి వెళ్లి టోకన్ తీసుకొని లైన్ లో నిలబడి అన్నం పెట్టించుకుని సామాన్య ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేసి, అనంతరం ప్లేట్ ని శుభ్రపరిచారు. ఇందులో భాగంగా భోజనం నాణ్యతగా ఉందా అంటూ ప్రజలతో ఆరా తీశారు. భోజనం బాగుందని ప్రజలు తెలిపారు. అనంతరం భోజనం తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ బియ్యం, ఇతర వస్తువులు నాణ్యతగా ఉన్నాయా లేదా అంటూ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూనియర్ కళాశాల వద్దనున్న అన్న క్యాంటీన్ లో సిబ్బంది సరిగా పనిచేయడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఏజెన్సీని మార్చాలని ఆదేశించారు. బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ వద్ద శానిటేషన్ మరింత మెరుగుపరచాలన్నారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ప్రతి అన్న క్యాంటీన్ కు ఒక నోడల్ అధికారిని నియమించాలని, అన్న క్యాంటీన్ లలో సమయానికి భోజనం నాణ్యతగా పెడుతున్నారా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అన్నిచోట్ల నాణ్యతగా భోజనం ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ ఆర్డీ విశ్వనాథ, తదితరులు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో ‘పొలం పిలుస్తోంది’..



తాడిమర్రి, మేజర్ న్యూస్: మండలం నార్శింపల్లి గ్రామం లో బుధవారం నాడు మండల వ్యవసాయాధికారి రమాదేవి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో భాగంగా మొక్కజొన్న పంటను సందర్శించి పంటల సమగ్ర సస్యరక్షణ చర్యలను గూర్చి రైతులకు వివరించడం జరిగింది. ముఖ్యంగా మొక్క జొన్న పంటలో వివిధ పంట దశలలో పంటను ఆశించి నష్టం కలిగించే కత్తెర పురుగు యొక్క దశను బట్టి తీసుకొనవలసిన సస్యరక్షణ చర్యలను తెలియజేయడం జరిగింది. మొదట్లో పురుగు ఉనికిని తెలుసుకోడానికి ఎకరమునకు 4-5 విషపు ఎరలను అమర్చుకుని తద్వారా ఉధృతిని బట్టి థయోడికార్బ్ 1 గ్రా లీటరు నీటికి లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 60 %ఎశ్రీ% లేదా కొరాజెన్ 60 %ఎశ్రీ% ఎకరమునకు పిచికారి చేసుకొనవలెను. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఒక కేజీ తవుడు లో 250 గ్రాములు బెల్లం కలిపి అందులో 150 గ్రా థయోడికార్బ్ పురుగు ముందు కలిపిన తర్వాత ఈ మిశ్రమాన్ని గోలి సైజులో ఉండలుగా చేసి సాయంత్రం వేళల్లో పొలంలో వేసినట్లయితే, ఈ విషపు ఎరల ద్వారా కత్తెర పురుగును నివారించవచ్చునని తెలియజేయడం జరిగింది. అదే విధంగా మొక్కజొన్న పంటలో సూక్ష్మ పోషకాల లోపాలను కూడా గమనించి, తగు చర్యలను తీసుకొని తద్వారా దిగుబడి మీద ప్రభావం లేకుండా జాగ్రత్త పడాలని త్తెలిపారు. అలాగే ఖరీఫ్ 2024 సీజన్ ను కంది సాగు చేసి పంట నమోదు చేయించుకున్న రైతులు మద్దతు ధర క్వింటాలు 7550 రూ॥ తో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నందున దీని కొరకు మొదటగా సంబంధిత రైతు సేవా కేంద్రాలలో ఆధార్ కార్డు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు . ఈరైతు సేవా కేంద్రం సిబ్బంది ఓబుళమ్మ, నార్శింపల్లి గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# కదిరిలో అలుముకుంటున్న చీకటి

**- ప్రధాన రహదారిపై వెలగని వీధి లైట్లు - ఇబ్బందులు పడుతున్న పట్టణ వాసులు**

**- చీకటిని చూస్తూ వెళ్తున్నా.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు**



కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : కదిరి పట్టణంలోని కాలేజ్ సర్కిల్ నుండి రాయలసీమ కూడలి వరకు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు లైట్లు వెలగకపోవడంతో చీకటి నెలకొంటోంది. దాదాపు 21 స్తంభాలకు ఉండగా, ఒక్కో స్తంభానికి రెండు లైట్లు ఏర్పాటు చేయగా.. రెండో, మూడు లైట్లు వెలుగుతుండగా, మిలిగిన లైట్లు వెలగడం లేదు. ఈ రోడ్డంతా చీకటి నెలకొనడంతో రోడ్డు గుండా వెళ్లే పాదాచారులు, ఆయా ప్రాంతాల వాసులు ఇబ్బందులు పడుతున్నారు. పన్నులు కట్టాలని గగ్గోలు పెట్టే మున్సిపల్ అధికారులు వేమారెడ్డి కూడలి నుండి రాయలసీమ కూడలి వరకు లైట్లు వెలగని విషయం వారికి కనిపించలేదా? అని పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ పాలక వర్గం సైతం తమకేమి పట్టనట్లు వ్యవహరించడం హాస్యాస్పదంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే రోడ్డులోనే ఇలా వీధిలైట్లు మరమ్మత్తులకు నోచుకొన్నాయి. ఇక వార్డులలో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. పరిస్థితులు ఇలాగే ఉంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పట్టణ వాసులు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.



## ఏపీ 108 ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా 108 ఉద్యోగుల జిల్లా విస్తృత సమావేశం గణే నాయక్ భవన్ నందు జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బల్లి కిరణ్ కుమార్, నరసింహారావు, మరియు ఇతర నాయకులు హాజరై ప్రధానంగా ఉద్యోగులు సమస్యలపై చర్చించడం జరిగింది ఉద్యోగుల సమస్యలపై భవిష్యత్తు కార్యచరణ ప్రకటించడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం నాగమణి శ్రామిక మహిళా కన్వీనర్ రమాదేవి , హాజరైనారు. ఈ సందర్భంగా 108 ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా %లా%.నాగేంద్ర, %జ%.జయరాజు కోశాధికారిగా పి నాగభూషణం రాష్ట్ర కమిటీ మెంబర్ గా .మారుతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా . సుంకన్న, ఉపాధ్యక్షులుగా రామినే పల్లి రాము,వన్నూరు స్వామి, సహాయ కార్యదర్శులుగా సుధాకర్ రెడ్డి, మహేష్, కొండయ్య, మహిళా కన్వీనర్ గా రాజేశ్వరిని,కమిటీ సభ్యులుగా ఆరు మందిని ఎన్నుకున్నారు.

## మసూద్ స్వామిని దర్శించుకున్న ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇలియాజ్ భాషా



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో దర్గాలో వెలసిన హజరత్ సయ్యాద్ సాలార్ మసూద్ గాజి స్వామి ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో శ్రీ మసూద్ స్వామిని అనంతపురం ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇలియాజ్ భాషా దర్శించుకోవడం జరిగింది.మసూద్ స్వామికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. దర్గా కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శింగనమల మండల కేంద్రంలో మసూద్ స్వామి దర్గా వెలసడం అందులోను హిందూ,ముస్లిం సోదరులు ఐక్యంగా అన్నదమ్ములు మాదిరిగా ఉరుసు మహోత్సవ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమని ఆయన తెలియజేశారు.శింగనమల మసూద్ స్వామి దర్గా మతసామరస్యానికి ప్రతిగా నిలవడం సంతోషకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శింగనమల సీఐ కౌలుట్లయ్య, ముజావర్ అబ్దుల్,దాదు,నూర్ మహమ్మద్ , అబ్దుల్ ,బేల్దారి సలీం,బాబా ఫకృద్దీన్ ,అక్రం భాషా,ఎఎస్ఐ చితంబరయ్య, పోలీస్ సిబ్బంది,దర్గా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మహిళలు అప్రమత్తంగా ఉండాలి

నల్లమాడ, మేజర్ న్యూస్:ఇటీవల రహదారుల ఇరువైపులా దుకా ణాలు ఇతర ప్రాంతాల్లో ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారని, అందుకోసం ఒంటరి మహిళలు దుకాణ సమాదాయాలలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని నల్లమాడ పోలీసులు ద్విచక్ర వాహనంపై మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. ప్రజల అప్రమత్తంగా ఉండి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చినప్పుడు సమాచారం పోలీసులకు అందించాలని తెలిపారు. మండలం లో ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలని సిఐ నరేందర్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు పోలీసులకు సమాచారం అందించి కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇటీవల మండలంలో దొన్నికోట సమీపం లోని చెర్లోపల్లి వద్ద మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు అపహరించిన విషయం తెలిసిందే.అందుకోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి, టిప్పర్ అదుపులో

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని బుధవారం అక్రమంగా మట్టిని తరలిస్తున్న హిటాచి యంత్రం టిప్పర్ పరిగి ఎస్ఐ రంగుడు యాదవ్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. సీజ్ చేసిన వాహనాలు పరిగి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అదేవిధంగా మరో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల్ని సీజ్ చేయడం జరిగింది అని తెలిపారు . ఎస్ఐ రంగుడు యాదవ్ మాట్లాడుతూ మండలంలో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### - కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న ఎమ్మార్పీఎస్, విహెచ్‌పిఎస్ నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ప్రకటనతో అనంతపురం జిల్లాలో ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్, ఎంఎంఎస్ నాయకులు మంగళవారం అనంతపురంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించి మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ కె బి మధు మాదిగ ,మహిళ అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి లు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాదిగ జాతి అస్తిత్వం,ఆత్మగౌరవం, విద్యాఉద్యోగ రంగాల్లో మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయంపై 30 ఏళ్ల పాటు ఎక్కడ రాజీ పడకుండ, తలవంచకుండ పాలకవర్గాలు ఉద్యమాన్ని అణచి వేయాలని ఎన్నో కుట్రలు చేసినప్పటికీ సుదీర్ఘకాలంగా ఉద్యమం నడిపి మాదిగ జాతిని విజయతీరాలకు చేర్చిన ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. గుండె జబ్బు పిల్లల కోసం ఉద్యమం నడిపి ఆరోగ్యశ్రీ పథకం సాధించారని,. దివ్యాంగుల పెన్షన్ కోసం హైదరాబాదులో లక్షలాది మందితో పోరాటం చేసి విజయం సాధించారని,వృద్ధులు, వితంతువుల పెన్షన్ పెంపుదల కోసం హైదరాబాదులో లక్షలాదిమందివికలాంగులు ప్రజలతో పోరాటం చేసి పెన్షన్ సాధించారని కొనియాడారు.తెల్ల రేషన్ కార్డుదారులకు కోట పెంపు కోసం ఉద్యమం నడిపి విజయం సాధిం చారని,తల్లితండ్రులు లేని అనాధ పిల్లల కోసం ప్రత్యేక అవకాశాల కోసం పోరాటం చేసి విజయం సాధించారని కొనియాడారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కొట్టివేయబడినప్పుడు దేశవ్యాప్తంగ ఉద్యమం నడిపి తిరిగి చట్టాన్ని రక్షించారని,ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ల కోసం పోరాటం చేసి ప్రత్యేక జీవో ను సాధించి విజయం సాధించారుదళితులపై దాడులు, ఈ సమాజంలో ఉండబడిన అన్ని వర్గాల మహిళల పై అత్యాచారాలు,



హత్యలు జరిగినప్పుడు పాలకవర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నడిపి బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగ నిలిచారని తెలిపారు. దేశంలో సుదీర్ఘ కాలంగా సామాజిక ఉద్యమాలు నడిపి ఎన్నో రాజకీయ అవకాశాలు వచ్చినప్పటికీ వాటన్నిటిని తిరస్కరించి పేద ప్రజల కోసం మానవత్వ ఉద్యమాలు నడిపిన ఏకైక వ్యక్తి నల్ల కండువ సూర్యుడు మందకృష్ణ మాదిగ ఒక్కరే అని అన్నారు.అందుకే భారత ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించడం జరిగిందని.ప్రస్తుత సమాజానికి, పేద వర్గాల ప్రజల కష్టాలను గుర్తించి నిజాయితీగ పోరాడే యుద్ధ వీరులు మందకృష్ణ మాదిగ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ఎలాంటి వివక్షతలు లేని నవ సమాజ నిర్మాణానికి పోరాడే యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరామయ్య, వీహెచ్పిఎస్ కళమండలి జిల్లా అధ్యక్షులు కొప్పలకొండ పుల్లన్న, బాలరాజు, మహిళ నాయకురాలు వరలక్ష్మి, సంధ్య, నగర కార్యదర్శి చెనరాయుడు, ఎమ్మార్పీఎస్ కళమండలి జిల్లా నాయకులు నర్సింహులు, రెడ్డెప్ప ,ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ మహిళ కమిటీ నాయకురాలు నాగమ్మ, పద్మావతి ,రత్నమ్మ ,మధు, భార్య పూజ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులును కలిసిన

# ఓబులాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఓబుళాపురం ప్రాథమిక సహకార సంఘం రద్దు చేయకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ శ్రీనివాసులను కలిసిన టీడీపీ నాయకులు. ఓబుళాపురం ప్రాథమిక సహకార సంఘంలి ను రద్దు చేస్తామని జిల్లా సహకార సంఘాల అధికారులు నోటీసులు జారీ చేసి ఉన్నారు. ఈ విషయమై ఓబులాపురం ప్రాథమిక సహకార సంఘం సంబంధిత అధికారులను విచారించగా, ఈ ప్రాథమిక సంఘంలో ఎటువంటి లావాదేవీ లేనందున దీనిని మూసివేయాలని పై అధికారులు నోటీసులు ఇచ్చి ఉన్నారని, అందువలన రద్దు చేస్తున్నామని తెలిపియున్నారు. ఈ విషయమై జిల్లా సహకార సంఘాల అధికారి , అనంతపురం వారిని విచారించగా వారు కూడా ఓబులాపురం ప్రాథమిక సహకార సంఘం ను రద్దు చేస్తామని తెలిపి ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఓబుళాపురం తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఓబుళాపురం ప్రాథమిక సహకార సంఘం ను రద్దు చేయకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అయిన శ్రీ కాలువ శ్రీనివాసులు గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమై అనంతపురం జిల్లా



సహకార సంఘాల అధికారి ( డి సి ఓ ) ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు వెంటనే చర్చించి ఓబుళాపురం ప్రాథమిక సహకార సంఘం రద్దు చేయకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఓబుళాపురం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ , మాజీ సర్పంచ్ సత్యప్పగారి వెంకటేశులు, తెదేపా గ్రామ ఉపాధ్యక్షులు కందారు దురుగప్ప, డీలరు బించె బసప్ప, మలికేతి తాయప్ప, మాజీ డీలర్ బెళగల బసవరాజ్, బసప్ప, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీ నుండి వంద వీధి దీపాలు వితరణ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం గ్రామ పంచాయితీ లోని శ్రీ కొండమీ ద వెంకటరమణ స్వామి వారి బ్రహోత్సవాల సందర్భంగా బుక్కరాయసముద్రం గ్రామ పంచాయితీ సర్పంచ్ పార్వతి గ్రామ పంచాయితీ నిధులతో దేవరకొండ నందు వీధి దీపాలు ఏర్పాటు చేయటకు 100 వీధి దీపాలను ఆలయ అభి, వృద్ధి కమిటీ సభ్యులు శ్రీనాథ్, చందు, నారాయణస్వామి ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమం లో, విస్తరణ అధికారి సదా శివ పంచా యితీ కార్యదర్శి సర్ధార్ , మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఆటో బోల్తా డ్రైవర్‌కు గాయాలు - గుత్తి రోడ్డులో ఘటన



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని గుత్తి రోడ్డులో ఎన్ టి ఆర్ మార్గ్ లో ఆటో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో ఆటో డ్రైవర్ బాబా ఫక్రుద్దీన్ కు గాయాలయ్యాయి. నగరంలోని జ చైతన్య కాలనీకి చెందిన బాబా ఫక్రుద్దీన్ 80 ఫీట్ రోడ్డులో వస్తుండగా రోడ్డుకు అడ్డంగా ఆవు రావడంతో సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనక ఉన్న స్కూలు బస్సు వేగంగా ఢీకొనడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మీదకి ఆటో పడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## హెల్మెట్ వాడకంపై అవగాహన

తాడిపత్రి మేజర్ న్యూస్: హెల్మెట్ వాడకం పై తాడిపత్రి రూరల్ పోలీసులు బుధవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి అన్నారు. తాడిపత్రి రూరల్ పరిధిలోని అర్జాస్ స్టీల్ ప్లాంట్ వద్ద ఆయన వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.

## నారాయణ కళాశాలలపై ఆర్ఐఓపై చర్యలు తీసుకోవాలి...

### - మంత్రి నారాయణని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి..

### - దున్నపోతుకు వినతి పత్రం అందజేసిన ఐక్య విద్యార్థి నేతలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నారాయణ కళాశాల, ఆర్ఐఓ పై చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసినా.. మంత్రివర్గం నుంచి మంత్రి నారాయణని బర్తరఫ్ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతో చర్యలు శూన్యం కావడం తో ఐక్య విద్యార్థి సంఘాల తరఫున ఎస్.వి.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్ యాదవ్, ఏపీ విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ కలిసి దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, భరత్, హర్ష మురళి, ఎర్రి స్వామి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్‌ను కలిసిన బిజెపి నాయకులు



తాడిపత్రి మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ ని బిజెపి జిల్లా కార్యాలయంలో తాడిపత్రి బిజెపి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ తాడిపత్రి ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ చింతల వెంకటరమణ స్వామి ,ప్రకృతి ఒడిలో కొలువైన శ్రీ ఆలూరు కోన రంగనాథ స్వామి పురాతన దేవాలయాలను అదేవిధంగా శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో చేర్చి ఆలయాలను దర్శనీయ ప్రదేశాలుగా మార్చే చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. అలాగే తాడిపత్రి ప్రాంత యువతి,యువకులకు పర్యాటక రంగం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు . కూటమి ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలను ఎటువంటి వివక్షత లేకుండా నిష్పక్షపాతంగా అందరికీ అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఆయన ను కోరారు . ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాయలసీమ జోన్ ఇంచార్జ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్, యువమోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గజ్జల పృథ్వీనాథరెడ్డి, బిజెపి చేనేత విభాగం జిల్లా కన్వీనర్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి

### - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రభుత్వపరంగా చేయూత నివ్వాల్సిందిగా సూచించారు. నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు అమలు చేయాలన్నారు. అర్హులైన ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనారిటీ ఓసి మరియు మహిళలకు ప్రభుత్వ మార్గదర్శకాలు పై అవగాహన కల్పించి ఉత్పత్తి మరియు సేవారంగంలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి వీలైనంతగా ప్రోత్సహించాలని ఆదేశించారు. ముఖ్యంగా సుష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన కొరకు (ఎంఎస్ ఎం ఈ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని సూచించారు. ప్రస్తుతం సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో పరిశ్రమల అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులు మరియు ఆమోదం పొందిన దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. నిర్దిష్ట గడువు వరకు వేచి చూడకుండా సత్వరమే ప్రభుత్వ నిబంధన మేరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పిఎంఈజీపి పథకం కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే బ్యాంకులకు పంపాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతున్న ఎమ్మెస్ సర్వేలను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమలకు సంబంధించి పెట్టుబడి, విద్యుత్తు, వడ్డీ రాయితీ లకు 12 క్లైములకు సంబంధించి రూ. 40 లక్షలు జిల్లా కలెక్టర్ సమావేశంలో మంజూరు



చేశారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ జిల్లా ఆర్థిక ప్రగతికి దోహదపడాలన్నారు. పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందని కలెక్టర్ తెలిపారు. అదే స్ఫూర్తితో జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింతగా పటిష్టం చేయాలని కలెక్టర్ తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి వచ్చే వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు కూడా తమవంతుగా పూర్తి సహకారాన్ని అందించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో పరిశ్రమ స్థాపనకు సంబంధించి ఇంకా ఏమైనా దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లయితే వాటిని కూడా వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సింగల్ డెస్క్ పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న 14 పరిశ్రమల స్థాపనకు సంబంధించి జిల్లా కాలుష్య నియంత్రణ మండలి మరియు ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ శాఖలు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పీఎంఈజీపి ద్వారా జిల్లాకు కేటాయించిన 72 క్లైమ్ లు లక్ష్యం కాగా ఇందులో అదనంగా 16 క్లైమ్ లు రావడం పై జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# సమన్వయంతో, సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలి

### - ఎంపీడీవో సాయి మనోహర్

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో సానుకూల దృక్పథముతో ముందుకు వెళ్లినప్పుడే విజయం చేకూరుతుందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో 11 అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన ధర్మవరం-మనందరి ధర్మవరం థీమ్ తో అందరూ నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా ఎండాకాలంలో నీటి కొరత ఉండకుండా ప్రతి ఒక్కరూ ప్రజల చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని తెలిపారు. తాగునీటి ఎద్దడి వాటి నివారణ పై చర్చలు, అడవులకు నిప్పు, దొంగతనములు వాటి నివారణ, తదితర విషయాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. అదేవిధంగా సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు అభివృద్ధి రూపు కల్పనకు సభ్యులు సలహా సూచనలు కూడా చేయడం జరిగిందన్నారు. వాటిని తప్పక అమలులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సమస్యను అన్ని విభాగాలలో చర్చించి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మోడల్ మండలముగా ధర్మవరమును తీర్చిదిద్దుకోవాలని, అది కేవలం టీం తోనే సాధ్యపడుతుందని తెలిపారు. మన కార్యాలయంలో రాజ్యాంగ శీర్షికని కూడా ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. తదుపరి రూరల్





ఎస్సై శ్రీనివాసులు బాల్య వివాహాలు, చట్టపరంగా నడుచుకోవాల్సిన అంశాలను కూడా పూర్తిగా వివరించారు. అనంతరం మన మండలంలో జీవన ధార అనే కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ ద్వారా వేసవికాలంలో నీటి సమస్య లేకుండా చూసుకోవడం, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు తర్వాత సెల్ఫోన్ ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, ఎంపీపీ రమాదేవి, రూరల్ ఎస్సై శ్రీనివాసులు, డాక్టర్ పుష్పలత, సర్పంచులు, ఎంపీడీవో కార్యాలయ అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపి బాలికల జూనియర్ కాలేజ్ మంజూరుకు క్లియరెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి..

### - ఆర్థిక శాఖ మంత్రితో ఎంజెపి బాలికల జూనియర్ కాలేజీ గురించి చర్చించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్...

**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి దివంగత నేత పరిటాల రవీంద్ర బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశారు. భర్త అడుగు జాడల్లోనే పరిటాల సునీతమ్మ నడుచుకుంటూ రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను నిర్మించారు. ఆ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల అభివృద్ధి పథంలో మరో ముందడుగు వేసింది. నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో బాలికల జూనియర్ కాలేజ్ కూడా ఇటీవలే మంజూరు అయినట్టు సమాచారం. బుధవారం అనంతపురంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కలిశారు. ఈ సమావేశంలో నసనకోట ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలలోని



బాలికల జూనియర్ కాలేజ్ మంజూరుకు ఫైనాన్షియల్ క్లియరెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు.

# అందుబాటులోలేని 108 వాహనాలు..!

**– ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న బాధితులు...**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను వెంటనే సమీప ఆసుపత్రులకు తీసుకువెళ్లి చికిత్సలు అందజేయడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ మండలానికి ఒక 108 వాహనాన్ని కేటాయిస్తే ఆ వాహనాలు అందుబాటులో లేకపోవడంతో రహదారి ప్రమాదాలలో గాయపడిన బాధితులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి కేటాయించిన 108 వాహనం సత్య సాయి జనరల్ ఆస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నుంచి తరచూ బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రులకు రోగులను తరలిస్తుండడంతో ఈ ప్రాంతంలో ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు 108 వాహనాలు అందుబాటులో ఉండడం లేదు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల పరిధిలోని 108 వాహనాలు అందుబాటులో లేకపోవడంతో రహదారి ప్రమాదాలలో గాయపడిన వారు, గర్భవతులు తదితరులు ఆసుపత్రులకు అత్యవసరంగా వెళ్లవలసి వస్తే ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. పుట్టపర్తి మండలంతో పాటు బుక్కపట్నం మండలాల్లో ఇటీవల జరుగుతున్న రహదారి ప్రమాదాలలో గాయపడిన బాధితులను 108 వాహనం సకాలంలో తరలించడానికి రాకపోవడంతో బాధితులను బంధువులు లేదా స్నేహితులు తమ సొంత వాహనాల ద్వారా ఆసుపత్రులకు తీసుకు వెళుతున్నారు. మూడు రోజుల క్రితం బుక్కపట్నం చెరువు కట్టపై ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంలో తీవ్రంగా గాయపడగా బుక్కపట్నం మండలానికి చెందిన 108 వాహనం సమయానికి రాకపోవడంతో బాధితుడిని బంధువులు ప్రైవేట్ వాహనం ద్వారా తీసుకువెళ్లారు. పుట్టపర్తి లో ఉండాల్సిన 108 వాహనం తరచూ బత్తలపల్లి, అనంతపురం ఆస్పత్రులకు వెళుతుండడంతో ప్రమాదంలో గాయపడిన వారు సకాలంలో చికిత్సలు




అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుక్కపట్నం మండలంలోని పాముదుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 108 వాహనాన్ని ఉంచుతున్నారు. మండల కేంద్రంలో ఉండాల్సిన 108 వాహనం 22 కిలోమీటర్ల దూరంలో కల పాముదుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచడం వల్ల ఈ ప్రాంతంలో జరిగే ప్రమాదాలకు ఆ వాహనం సమయానికి చేరుకోలేక పోతుంది. బుక్కపట్నం పరిసర ప్రాంతాలలో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను ఆసుపత్రికి తీసుకు వెళ్లాల్సి వస్తే గంటల సమయం పడుతున్నది. కొత్తచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహనం నిలుపుకోవడానికి సరైన వసతి సౌకర్యం లేకపోవడంతో ఆ వాహనం మండలంలోని కొడప గాని పల్లి గ్రామంలో ఉంచుతున్నారు. మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామ పరిసరాలలో ప్రమాదాలు జరిగితే వాహనం సకాలంలో సంఘటన స్థలాన్ని చేరుకోవడం లేదు. ఫలితంగా ప్రమాదాలలో గాయపడిన వారు ప్రైవేటు వాహనాలలో వెళుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల కేంద్రంలో అత్యవసరమైన 108 వాహనాలను ఏర్పాటు చేయాల్సి ఉంది.



## మహిళలు, బాలికల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం – సిఐ

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** సమాజంలో మహిళలు బాలికల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని పుట్టపర్తి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ రెడ్డి తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ ఆదేశాలతో బుధవారం పుట్టపర్తి మండలంలోని వెంగళమ్మ చెరువు గ్రామంలో సాయంత్రం పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్నతో కలిసి గ్రామ ప్రజలకు, మహిళలు, చిన్నారులపై నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు గురించి అవగాహన కల్పించారు. పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్, చీటింగ్, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు గురించి ప్రజలకు తెలియజేశారు. గ్రామాలలో ఎటువంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు, వృద్ధులు, మహిళలు, పిల్లలు సుమారు 200మంది దాకా పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఉరుసు మహోత్సవం





శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో దర్గాలో వెలసిన హజరత్ సయ్యాద్ సాలార్ మసూద్ గాజి స్వామి ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదటి రోజులో భాగంగా గంధం కార్యక్రమంతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రెండవ రోజు కవాలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మూడవ రోజులో భాగంగా ఆర్కెస్ట్రా కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా ముజావర్ అబ్దుల్ మాట్లాడుతూమూడు రోజుల పాటు మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించామని తెలియజేశారు.శింగనమల మండలం ప్రజలతో పాటు అనంతపురం జిల్లా మరియు ఆంధ్ర ప్రదేశ్ ,తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలలోని స్వామివారి భక్తాదులు వచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారికి ముడుపులు చెల్లించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసుకోవడం సంతోషకర విషయమని తెలియజేశారు. కుల మతాలకు అతీతంగా మరియు శింగనమల గ్రామంలో ఏ శుభ కార్యక్రమం జరిగిన మొదటగా మసూద్ స్వామికి మొదటగా చక్కెర చదివింపులు చదివించుకుని అనంతరం శుభ కార్యక్రమాలు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది.మసూద్ స్వామి దర్గా ఇక్కడ ఎంతో ప్రాముఖ్యత చెందడంతో పాటు మతసామరస్యానికి ప్రతీకగా నిలుసోందని తెలియజేశారు. మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమం ఘనంగా నిర్వహించ డానికి సహకరించిన శింగనమల గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలకు మరియు వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడడంలో సహకరించి ఉరుసు కార్యక్రమం సజావుగా సాగడానికి సహకరించిన శింగనమల సీఐ కౌలుట్లయ్యకు,శింగనమల ఎస్సై విజయ్ కుమార్ కు, పోలీస్ సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతి ఏడాది కూడా మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమం మూడు రోజులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఈ ఏడాది కూడా ఎంతో సంతోషంగా ఉరుసు కార్యక్రమం పూర్తి చేశామని తెలియజేశారు.







## జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు..

**– ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్**

శింగనమల,మేజర్ న్యూస్ : జగన్ జమానాలో రూ. 10 లక్షల కోట్ల అప్పు మిగిందని ఇప్పుడు ఏడాదికి రూ. 71 వేల కోట్ల అసలు, వడ్డీ చెల్లిపు భారంగా మారిందని,గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయెంబర్స్మెంట్ లాంటి జగన్ రెడ్డి పెట్టిన బకాయిలు రూ. 22 వేల కోట్లు చంద్రబాబు చెల్లించారని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.ఇంకా జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ. 1.40 లక్షల కోట్లు ఉన్నాయనిఇలా ఈ స్థాయిలో గత ప్రభుత్వాలు బకాయిలు పెట్టలేదని అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు. జగన్ రెడ్డి హయాంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి, ఇస్తానుసారం అప్పులు చేసుకుంటూ రూ. 10 లక్షల కోట్లకుపైగా అప్పులను రాష్ట్రం పై గుదిబండల వేసి వెళ్లాడని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ లు అనంతపురం జిల్లా పార్టీ కార్యాలయంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించింది. ఇప్పుడు అప్పులు కూడ పుట్టని స్థితి ఏర్పడింది. ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాలి. ఇలాంటివి ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి గుదిబండలా మారింది. జగన్ పెట్టిన బకాయిలు డిగ్రీ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు రూ. 2,832 కోట్లు,ఫీజు రీయంబర్స్ మెంట్ రూ. 450 కోట్లు,చిక్కిలు, కోడిగుడ్లకు రూ. 256 కోట్లు,వసతి దీవెన రూ. 969 కోట్లు,ఆరోగ్య శ్రీ బకాయిలు రూ.1800 కోట్లు,ధాన్యం బకాయిలు రూ.1600 కోట్లు,ఉద్యోగులకు బకాయిలు రూ. 20,000 కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు రూ. 19,000 కోట్లు ,గృహ నిర్మాణం బకాయిలు -రూ. 7,800 కోట్లు, ఉపాధి హామీ బకాయిలు రూ.2,100 కోట్లు ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయని తెలిపారు. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదు.తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు.ముఖ్యంగా జగన్ రెడ్డి విలాసాలు, జల్సాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ.19,871.35 కోట్లు చేసి రికార్డులు సృష్టించాడు.జగన్ రెడ్డి కుటుంబ లూటీ రూ.8 లక్షల కోట్లు గత అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్కు అనుమతులు.. ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారు.ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టాడు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు జగన్ రెడ్డి , వైసీపీ నాయకులు పాల్పడ్డారని వారు విమర్శించారు.





## ఇసుక, మట్టి అక్రమ తరలింపు

పరిగి మేజర్ న్యూస్: మండలంలో పర్మిషన్ లేని అక్రమఇసుక ట్రాక్టర్లను అధికారులు పట్టుకొని సీజ్ చేసి జరిమానాలు విధిస్తున్న అక్రమ సంపాదనకు అలవాటు పడిన వారిలో మార్పు రావటం లేదు. అధికారులకు బాగా తెలుసు ఈ రోగానికి చికిత్స చేస్తున్నారే తప్ప పూర్తిగా నయం చేయలేకపోతున్నారు ఈ రోగం వ్యాప్తి చెందుతూ పోతుంది. వివరాల్లోకి వెళితే నేతులపల్లి బోరెడ్డిపల్లిల్లో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ నూ పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అదేవిధంగా పైడేటి సమీపంలోని పెన్నా నదిలో నుంచి ఎలాంటి అనుమతులు లేని అక్రమ ఇసుక ట్రాక్టర్ సీజ్ చేశామని ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ పరిగి మండలం కరువు మండలంగా ఏర్పడిన రోజు నుంచి వారి గ్రామం సమీపంలో ఇలా అక్రమంగా ఇసుక తరలిస్తుండడంతో లోలోపలే కుమిలిపోతున్నారు.

## పేకాట డీఆర్వోపై చర్యలు ఎక్కడ : సాకే హరి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సాక్షాత్తు ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ జిల్లా కలెక్టర్ పక్కనే విధుల్లో పేకాట ఆడిన డిఆర్వో పై చర్యలు ఎక్కడని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జేసీ శివ నారాయణ శర్మ ఛాంబర్ ముందు సాకే హరి ఆధ్వర్యంలో డిఆర్వో మలోలను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. సాకే హరి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అంశంపై ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ నియమించిందని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభిప్రాయ సేకరణ కోసం ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా జిల్లాకు రావడం జరిగిందని వేలాది మంది దళితులు పాల్గొని తమ అభిప్రాయాలు వినతి పత్రాల రూపంలో తెలియజేశారు. అయితే కమిషన్ చైర్మన్ వరుసలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు డాక్టర్ వినోద్ కుమార్ చేతన్,ఎస్పీతో సహా జిల్లా అధికారులు సరసన అనంతపురం డిఆర్వో మాలోల వినతలు సమస్యలపై కనీస శ్రద్ధ చూపకపోగా తాఫీగా తన సెల్ ఫోన్ లో ఆన్ లైన్ రమ్మీ ఆడుకుంటూ కాలక్షేపం చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కాలాయాపన చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే ఎస్సీ,ఎస్టీలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ సుగామంచి శ్రీనివాసులు, ఆర్టీఐ కేపి రాజు, జేఏసీ నాయకులు దొన తిమ్మప్ప, గోపాల్, గోవిందు, రామకృష్ణ, ఆది, వెంకటేశు, కుళ్లాయప్ప, శ్రీనివాస్, వెంకట రమణ, రమేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగర శివారులోని ఆలమూరు రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సనప గ్రామానికి చెందిన పోతులయ్య అనే వ్యక్తి నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. సనప గ్రామానికి చెందిన పోతులయ్య తన వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో అనంతపురం కు వస్తుండగా ఆలమూరు సమీపంలోని జాతీయ రహదారిపై కుక్కలు అడ్డు రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అతని ని నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఎం ఎం వార్డులో నగరంలోని పాతూరు కు చెందిన ఎర్రి స్వామి అనే బుద్ధుడు చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. గత కొద్ది రోజుల క్రితం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరాడు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతని మృతి తరువాత వారి కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. కుటుంబ సభ్యులు తగిన ఆధారాలతో వస్తే వారికి మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

# విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయాల సంఖ్యను పెంచాలి

### – సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం ఉన్న ఆయాలపై పనిభారం అధిక మైందని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా ఆయాలను నియమించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున మండల విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి , పనిఒత్తిడి పై ఆయాలతో ఆరా తీశారు. పని ఒత్తిడి మరియు ఆయాల సమస్యలపై ప్రిన్సిపాల్‌తో చర్చించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ, ఇంత పెద్ద కళాశాలలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా ఆయాలను నియమించకుండా కేవలం ముగ్గురు ఆయాలతో గొడ్డు చాకిరి చేయించు కుంటున్నారని , దీనిని సీఐటియు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా మహిళా కార్మికులతో పురుషులు చేయాల్సిన పనులను కూడా చేయించడం ఎంత వరకు సమంజసమో ఎంఈఓలు , కళాశాల అధ్యాపక బృందం ఆలోచించుకోవాలని హితవు పలికారు. స్కావెంజర్స్ గా నియమించిన వారితో అన్ని పనులు చేయించడం మానుకోవాలని సూచించారు. ఇచ్చే వేతనం మూరెడు ...చేయించుకునే పని మాత్రం బారెడు అన్న చందంగా ఉందని ఆగ్రహించారు. అంతేకాకుండా నిబంధనల పేరుతో ఆయాలతో సెలవుల్లో కూడా రోజుకు ఒకసారి టాయిలెట్లను శుభ్రం చేయాలని, కళాశాలకు సంబంధించిన క్యాంపస్ మొత్తాన్ని శుభ్రపరచాలని, కళాశాలలో ఏర్పాటుచేసిన నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, డ్రింకింగ్ వాటర్ సిస్టమ్స్ ను శుభ్రపరచాలని, చెత్తను సేకరించడం, వాటర్ క్యాన్లను మోపడం లాంటి పనులను ఆయాలతో చేయించడం మానుకోవాలన్నారు. ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి పట్టణంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థుల



సంఖ్యకు అనుగుణంగా అదనంగా ఆయాల సంఖ్యను పెంచి , ప్రస్తుతం ఉన్న ఆయాలపై పడుతున్న పని భారాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయాలపై పడుతున్న పని భారానికి వ్యతిరేకంగా సీఐటియు ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాము, వంశీకృష్ణ , నాయకులు భరత్ కుమార్ మరియు ఆయాలు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థి సంఘాల నాయకుల అరెస్ట్ అమానవీయం

విద్యార్థి మరణానికి కారణమైన "నారాయణ విద్యా సంస్థలపై" చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రంలో బుధవారం ఉద్యమాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేయడం అమానవీయం అని , అరెస్టు లతో ఉద్యమాలను అణచాలని చూస్తున్న పోలీస్ చర్యలను మల్లికార్జున తీవ్రంగా ఖండించారు.

# మీడియాపై గుమ్మనూరు వ్యాఖ్యలు హేయం..

### – వలస వచ్చిన నేతవి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి...

### – పాత్రికేయ మిత్రులకు సంపూర్ణ సంఘీభావం.. – ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎన్నికలకు ముందు పాత్రికేయలను బ్రతిమిలాడి మరి వార్తలు రాయించుకొని గెలిచిన గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గెలిచిన తర్వాత అహంకారంతో అదే పాత్రికేయులను రైళ్ల పట్టాలపై పండ పెట్టేందుకు కూడా వెనకాడనని చెప్పడం ఆయన అవకాశవాద రాజకీయానికి నిదర్శనం. పాత్రికేయులపై గుమ్మనూరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర హేయమైనవి. తక్షణమే వాటిని వెనక్కి తీసుకొని పాత్రికేయులకు క్షమాపణ చెప్పాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనంతపురం జిల్లాకి వలస వచ్చిన నేతవి, దమ్ము ధైర్యం ఉన్న అనంత పాత్రికేయులు నీలాంటి అవకాశవాద రాజకీయ నాయకులను ఎంతోమందిని చూశారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే అనంత జిల్లాలో మీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని గుర్తుపెట్టుకోవాలని.. మరోసారి ఇలాంటివి పునరావృతమైతే



పాత్రికేయులతో కలిసి విద్యార్థి సంఘాల నాయకులు ఉద్యమిస్తారని పాపిరెడ్డిపల్లి పృద్వి హెచ్చరించారు. ఈ సందర్భంగా పృథ్వి పాత్రికేయులకు తన సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# తండ్రి బాటలోనే తనయుడు.. మాజీ మంత్రి..

**మడకశిర మేజర్ న్యూస్:** 50 సంవత్సరాలకు పైబడిన కూడా చెక్కు చెదరని రచ్చబండ ఈ రచ్చబండ ని చిన్న న్యాయస్థానం గా కూడా పిలుస్తారు చుట్టుపక్కల గ్రామస్తులు ఎందుకంటే ఆ రచ్చబండ పైన ఎన్నో కుటుంబాల సమస్యలను ఇక్కడ కూర్చునే పరిష్కరించుకునేవారు ఈ చిన్న న్యాయస్థానం ఎక్కడంటే సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి వ్యవసాయ పొలంలో ఉంది వ్యవసాయ పనుల మీద వచ్చినప్పుడు రఘువీరా రెడ్డి తండ్రి కావేరప్ప రాగిముద్ద సప్పనీళ్లు తెచ్చుకొని అక్కడే





భోజనం చేసేవారు ఇప్పుడు కూడా తండ్రి బాటలోనే నడుస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి తన పొలానికి వ్యవసాయ పనుల నిమిత్తం వచ్చినప్పుడు అదే రచ్చబండ పైన కూర్చుని రాగిముద్ద సప్పనీళ్ల భోజనం చేస్తారు అనంతరం వ్యవసాయ కూలీలతో పాటు తను ఒక గొప్ప రాజకీయవేత్త సీనియర్ నాయకుడు ఒక మాజీ మంత్రిని అనే తారతమ్యం లేకుండా వాటన్నిటిని మరిచిపోయి తన వ్యవసాయ పొలంలో వారితో పాటు సమానంగా పనులు చేస్తారు..

# విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తం...

## - నారాయణ విద్యాసంస్థల ముట్టడిని భగ్నం చేసిన పోలీసులు..
## - ఐక్య విద్యార్థి నాయకులు అరెస్ట్.. సొంత పూచికత్తుపై విడుదల







**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఫీజుల వేధింపులతో విద్యార్థి చావుకు కారణమైన నారాయణ విద్యాసంస్థలను ఫీజు చేయాలని.. ఆ విద్యాసంస్థల యజమాని మంత్రి నారాయణను రాష్ట్ర మంత్రివర్గం నుండి బర్తరాఫ్ చేయాలని.. నారాయణ విద్యాసంస్థలకు తొత్తుగా పనిచేస్తున్న ఆర్ ఐ ఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ.. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. బుధవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థల ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు. వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించిన అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎందుకు అనంతపురం లో జరిగిన విద్యార్థి మరణం పై స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర, ఏఐఎస్బి రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేంద్ర హాజరయ్యారు. విద్యార్థి మరణించి ఐదు రోజులు కావస్తున్న పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయడం లేదని.. తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయడంతో పాటు నారాయణను మంత్రి వర్గం నుంచి భర్తరాఫ్ చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఎన్ఎస్ యువై రాష్ట్ర కార్యదర్శి నరేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ వి ఎన్ ఐ వి కార్యదర్శి వినోద్ కుమార్ జనసేన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి సిద్దు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఎ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు సిద్దు ఐక్య విద్యార్థి సంఘం నాయకులు అంజి వంశీ మంజు చందు గిరి సాయి రాజేష్ కార్తీక్ నాని సమీర్ యశ్వంత్ వందలాది మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్రని కలిసిన కాశీ మనోజ్

తాడిపత్రి మేజర్ న్యూస్: అనంతపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రవిచంద్ర ని బుధవారం వైయస్ఆర్ విద్యార్థి విభాగం తాడిపత్రి నియోజకవర్గం అధ్యక్షుడు కాశీ మనోజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనని దుశ్శాలువతో సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, గుంటకల్ నియోజకవర్గం అధ్యక్షుడు సగర నారప్ప, అనంతపురం నగర అధ్యక్షుడు కైలాష్, వెంకట్, ఇమ్రాన్, నార్పల సాయి యాదవ్ మరియు రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.లి

## 31 మండల సర్వసభ్య సమావేశం



అగలి మేజర్ న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 31న శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యాదవేంద్ర తెలిపారు. కావున ఎంపీపీ వైస్ ఎంపీపీలు అందరూ ఎంపీటీసీలు అందరూ సర్పంచులు అందరూ పంచాయతీ సెక్రటరీలు, ఆయా శాఖల మండలాధికారులు తప్పకుండా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు.